షణ్ముఖ SHANMUKHAVELUGU APTEL/2023/89152

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు తెలుగు దినపత్రిక

సంపుటి : 2 సంచిక : 4 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ శుక్రవారం 8 నవంబర్ 2024 పేజీలు 8 : వెల 5/- ఒంగోలు

VOLUME : 02 ISSUE :4 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Friday 7 Novmbar 2024 PAGES : 8 PRICE : 5/-



## సీఐఏ చీఫ్‌గా ఇండియన్‌కు ఛాన్స్

- అమెరికా కొత్త అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్..
- భారతీయ సంతతికి వ్యక్తికి ఆ కీలక పదవిని అప్పగించే ప్రయత్నాలు
- ట్రంప్ కోసం ఏపని అయినా చేసేందుకు కశ్యప్ సిద్ధంగా ఉన్నారు
- అయితే కశ్యప్ పటేల్‌కు గుజరాతీ మూలాలు ఉన్నాయి.
- గత పాలన సమయంలో సీఐఏ డిప్యూటీ డైరెక్టర్‌గా కశ్యప్ పటేల్‌ను నియమించాలని ట్రంప్ ప్లాన్ వేసినట్లు తెలిసింది.

# జగన్ హయంలోనే దుర్మార్గ పాలన



- జగన్ దుర్మార్గ పాలనతో రాష్ట్రం వెనకబడింది
- రాష్ట్రంలో తొలి జీఐఎస్ విద్యుత్ ఉపకేంద్రం
- ప్రారంభించిన సీఎం చంద్రబాబు
- విద్యుత్ రంగంలో నూతన సంస్కరణల వల్ల నాణ్యమైన విద్యుత్ అందుబాటులోకి వస్తుంది
- లో ఓల్టేజ్, షార్ట్ సర్క్యూట్ సమస్యలు తాజా విధానంలో గణనీయంగా తగ్గుతాయి
- ఆక్వా రైతులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా ఎంతో లాభసాటిగా ఉంటుంది

**అమరావతి**

ఐదేళ్లు సీఎంగా జగన్ చేసిన పాపాలతో నేడు ఆంధ్రప్రదేశ్ ప్రజలు ఇబ్బందులు పడాల్సి వస్తోందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. ఇవాళ రాజధాని అమరావతి ప్రాంతంలో పర్యటించిన ఆయన తుళ్లూరు మండలం తాళ్లాయపాలెం గ్రామంలో నిర్మించిన విద్యుత్ ఉపకేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. జగన్ దుర్మార్గ పాలనతో రాష్ట్రం వెనకబడిందన్నారు. వైసీపీ పాపాలకు జనం బలవుతున్నారన్నారు. జగన్ చేసిన పాపాలకు బదులుగా - మిగతా3లో



# ఇవి అందరూ అంటున్న మాటలే

- చంద్రబాబు వ్యాఖ్యలకు జగన్ రిప్లయ్
- సోషల్ మీడియాలో ప్రశ్నిస్తే చాలు... అక్రమంగా కేసులు పెడుతున్నారు
- సుప్రీం మార్గదర్శకాలు పాటించడంలేదని విమర్శలు
- వీళ్ల అఘాయిత్యాలపై ఎవరూ ప్రశ్నించకూడదా?
- చంద్రబాబు, పవన్ విజయవాడ వరదల పేరుతో రూ.534 కోట్ల ప్రజాధనం లూటీ చేశారు
- కేవలం కొవ్వొత్తులు, అగ్గిపెట్టెలకే రూ.23 కోట్లు ఖర్చు
- ఎలా మంత్రి అయ్యాడోనంటూ పవన్‌కల్యాణ్‌పై వైఎస్ జగన్ ఘాటు వ్యాఖ్యలు
- సరస్వతి భూముల్లో ఎలాంటి ఆక్రమణలు లేవని స్వయాన తహసీల్దార్ ప్రకటించారు

**అమరావతి**

సోషల్ మీడియాలో అభ్యంతరకర పోస్టులు పెట్టేవారిని వదిలిపెట్టేది లేదంటూ సీఎం చంద్రబాబు ఇవాళ గట్టి హెచ్చరికలు జారీ చేయగా... వైసీపీ అధినేత జగన్ మీడియా సమావేశం ఏర్పాటు చేసి చంద్రబాబు వ్యాఖ్యలకు బదులిచ్చే ప్రయత్నం చేశారు. సోషల్ మీడియాలో ప్రశ్నిస్తే చాలు... అక్రమంగా కేసులు పెడుతున్నారని మండిపడ్డారు. వీళ్ల అఘాయిత్యాలపై ఎవరూ ప్రశ్నించకూడదా? ఆఖరికి వరదసాయంపై నిలదీసినా తప్పుడు కేసులు పెడుతున్నారు అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉచిత ఇసుక, కరెంట్ చార్జీలు, మద్యం మాఫియాపై ప్రశ్నిస్తే అక్రమ కేసులా? పోర్టుల ప్రైవేటీకరణపై ఎవరూ - మిగతా3లో

# వైసీపీ సంచలన నిర్ణయం... ఎమ్మెల్సీ ఎన్నికలకు దూరం

- కృష్ణా-గుంటూరు, ఉభయ గోదావరి జిల్లాల ఎమ్మెల్సీ ఎన్నికలు
- ఎన్నికలు ధర్మబద్ధంగా జరిగే అవకాశం లేదన్న పేర్ని నాని
- రాష్ట్రంలో శాంతియుత వాతావరణం లేదు
- కూటమి ప్రభుత్వంలో శాంతిభద్రతలు క్షీణించాయి
- తమ నేతలను,కార్యకర్తలను అక్రమ కేసులతో వేధిస్తున్న పరిస్థితుల్లో బైకాట్ నిర్ణయం తీసుకున్నాం



# ట్రంప్‌తో ఫోన్‌లో మాట్లాడిన మోదీ

- భారత్, అమెరికా మధ్య ఉన్న వాణిజ్య బంధాన్ని గుర్తు చేసిన మోదీ
- 2019 సెప్టెంబర్‌లో హ్యూస్టన్‌లో జరిగిన హౌడీ మోడీ ఈవెంట్‌ను కూడా ప్రధాని మోదీ గుర్తు చేశారు



# రాజధాని నిర్మాణానికి సహకరించాలి

- అమరావతి ల్యాండ్ పూలింగ్ అనుమానాలను నివృత్తి చేసేందుకు రంగంలోకి దిగిన నారాయణ..
- ఇప్పటికే రాజధాని గ్రామాల్లో పలువురు రైతుల ఇళ్లకు స్వయంగా వెళ్లి పూలింగ్ అంగీకార పత్రాలను స్వీకరించిన మంత్రి
- భూములు ఇవ్వని రైతుల ఇళ్లకు వెళ్లిన మంత్రి.. ల్యాండ్ పూలింగ్‌కు సంబంధించి వివరాలు వెల్లడి
- గత పదేళ్ల పాటు భూములిచ్చేందుకు నిరాకరించిన రైతులు ఇప్పుడు కాస్త మెత్తబడుతున్నట్లు సమాచారం.



**విజయవాడ**

విజయవాడలో ఏపీ మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ గురువారం పర్యటించారు. అమరావతి ల్యాండ్ పూలింగ్ అనుమానాలను నివృత్తి చేసేందుకు ఆయన.. రైతుల ఇళ్లకు స్వయంగా వెళ్తున్నారు. విజయవాడలోని రాజధాని రైతు అనుమోల్ గాంధీ నివాసానికి మంత్రి వెళ్లారు. ఇప్పటికే రాజధాని గ్రామాల్లో పలువురు రైతుల ఇళ్లకు స్వయంగా వెళ్లి పూలింగ్ అంగీకార పత్రాలను స్వీకరించారు. అయితే.. ఇప్పటి వరకు భూములు ఇవ్వని రైతుల ఇళ్లకు వెళ్లిన మంత్రి.. ల్యాండ్ పూలింగ్‌కు సంబంధించి వివరాలను వెల్లడిస్తున్నారు. గతంలో పలు అనుమానాలు, భయాలతో పలువురు రైతులు రాజధాని అమరావతికి భూములు ఇవ్వలేదు. వారి వల్ల రాజధాని డిజైనింగ్, - మిగతా3లో



## కేంద్రం కీలక నిర్ణయం

- పంట వ్యర్థాలు తగలబెట్టే రైతులకు రెట్టింపు జరిమానా
- రోజురోజుకూ తీవ్రమవుతోన్న వాయు కాలుష్యం
- పంట వ్యర్థాలను దహనం చేసే రైతులకు రెట్టింపు జరిమానా విధించేలా నిబంధనలు
- ఏక్యూఐ లెవల్స్ రాజధాని ప్రాంతంలో 400కుపైనే నమోదు

# గ్రామ వాలంటీర్ల అంశమే లేదు

- గ్రామ వాలంటీర్లను జగన్ ప్రభుత్వం మోసం చేసి పెట్టుకుంది
- ప్రభుత్వ రికార్డుల్లో ఎక్కడా గ్రామ వాలంటీర్ల అంశమే లేదు
- వాళ్లు ఉద్యోగంలో ఉంటే రద్దు చేయవచ్చు..
- కానీ వాళ్లు అసలు వ్యవస్థలోనే లేరు
- 2014-19 పనులకు గత ప్రభుత్వం నిధులు విడుదల చేయలేదు



**అమరావతి**

వాలంటీర్ వ్యవస్థను రద్దు చేయాలన్న సర్పంచుల విజ్ఞప్తిపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కీలక వ్యాఖ్యలు చేశారు. వాలంటీర్లకు మేలు చేయాలనే ఆలోచలతోనే కూటమి ప్రభుత్వం ఉందన్నారు. కానీ, గత ప్రభుత్వం వారిని మోసం చేసిందన్నారు. వాళ్లు ఉద్యోగంలో ఉంటే రద్దు చేయవచ్చు.. కానీ వాళ్లు అసలు వ్యవస్థలోనే లేరని స్పష్టం చేశారు. ఇదో సాంకేతిక సమస్య అని ఆయన మాట్లాడారు. జగన్ మోహన్ రెడ్డి వాలంటీర్లతో పని చేయించుకుని మోసం చేశారని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆరోపించారు. వాలంటీర్లను నియమించినట్లుగా ప్రభుత్వం నుంచి - మిగతా3లో

# ఎట్టిపరిస్థితుల్లో అలా చేయకూడదు

- ప్రభుత్వ ఉద్యోగాలపై సుప్రీంకోర్టు కీలక తీర్పు!
- రిక్రూట్‌మెంట్ మధ్యలో రూల్స్ మార్చకూడదన్న న్యాయస్థానం
- ఈ మేరకు సీజేఐ జస్టిస్ చంద్రచూడ్ నేతృత్వంలోని ఐదుగురు సభ్యుల ధర్మాసనం తీర్పు
- రాజ్యాంగంలోని ఆర్టికల్ 14కు అనుగుణంగా నిబంధనలు ఉండాలని సూచన



# జగన్ హయాంలోనే దుర్మార్గ పాలన

-మొదటిపేజీ తరువాయి

ఓటర్లు ఎన్నికల్లో వాతలు పెట్టి ఇంటికి పంపించారన్నారు. దుర్మార్గులకు అధికారం ఇవ్వడమే ప్రజలు చేసిన తప్పన్నారు. కేంద్రం ఇచ్చిన నిధులను గత వైసీపీ ప్రభుత్వం దారి మళ్లించిందని, దీంతో కేంద్రం నిధులు ఇవ్వని పరిస్థితిని తీసుకొచ్చారన్నారు. పోలవరం డయాఫ్రమ్ వాల్‌ను నాశనం చేశారని చంద్రబాబు విమర్శించారు. జగన్ అరాచక పాలనతో పోలవరం వెనక్కి వెళ్లిందన్నారు. రాష్ట్రంలో రహదారులను గోతుల మయం చేశారన్నారు. అభివృద్ధిని పక్కనపెట్టి గత వైసీపీ ప్రభుత్వం ప్రజల సొమ్మును దోచుకుందని ఆరోపించారు. తాను సీఎంగా బాధ్యతలు చేపట్టిన తర్వాత నుంచి విద్యుత్తు ఛార్జీలు పెరగవని తాను హామీ ఇస్తున్నట్లు తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వం చేసిన తప్పుల కారణంగానే ఇటీవల విద్యుత్తు ఛార్జీలు పెరిగాయన్నారు.

రాష్ట్రంలో తొలి జీఐఎస్ విద్యుత్ ఉపకేంద్రాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రారంభోత్సవం చేశారు. తాళ్లాయపాలెంలో రూ.505 కోట్లతో నిర్మించిన 400/220కేవీ గ్యాస్ ఇన్సులేటెడ్ సబ్‌స్టేషన్? ప్రారంభించారు. ఇక రాజధాని అమరావతికి అంతరాయం లేని కరెంట్ సరఫరా కానుంది. రాజధానికి ఇప్పటివరకు తాడికొండ కేంద్రం నుంచి కరెంట్ సరఫరా అవుతోంది. ఈ క్రమంలోనే చంద్రబాబు జీఐఎస్‌తో కలుపుకొని రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో 5 సబ్‌స్టేషన్లను వర్చువల్ విధానంలో ప్రారంభించారు. మొత్తంగా 14 సబ్‌స్టేషన్లు, లైన్ల నిర్మాణాలకు సంబంధించి సీఎం భూమి పూజ చేశారు. విద్యుత్ మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడంలో భాగంగా ఏపీ ట్రాన్స్‌కో నూతన సబ్‌స్టేషన్లను ఏర్పాటు చేసింది. మరోవైపు రూ.5407 కోట్ల వ్యయంతో ఎన్టీఆర్, గుంటూరు, చిత్తూరు, నంద్యాల, శ్రీ సత్యసాయి, శ్రీకాకుళం, అనకాపల్లి, కృష్ణా, ప్రకాశం, తిరుపతి, కడప జిల్లాల పరిధిలోని 132/33 కేవీ, 220/132 కేవీ, 400/220 కేవీ, వివిధ సామర్థ్యాలతో సబ్?స్టేషన్లు/లైన్లను నూతనంగా ఏర్పాటు చేయనున్నారు.

విద్యుత్ రంగంలో నూతన సంస్కరణల వల్ల నాణ్యమైన విద్యుత్ అందుబాటులోకి వస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. లో ఓల్టేజ్, షార్ట్ సర్క్యూట్




సమస్యలు తాజా విధానంలో గణనీయంగా తగ్గుతాయన్నారు. ఆక్వా రైతులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా ఎంతో లాభసాటిగా ఉంటుందని చెప్పారు. బేతంచర్ల సబ్ స్టేషన్ గత ఐదేళ్లు వైఎస్సార్సీపీ ప్రభుత్వ నిర్లక్ష్యానికి గురైందని విమర్శించారు. అన్ని ప్రాంతాలకు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేసే విధానానికి శ్రీకారం చుడుతున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టంచేశారు.

అంతకుముందు వివిధ ప్రాంతాల్లో వర్చువల్‌గా సబ్‌స్టేషన్ల ప్రారంభించిన చంద్రబాబు స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులతో మాట్లాడారు. ఇచ్చాపురం సబ్‌స్టేషన్ ప్రారంభోత్సవంలో ఎంపీ ఎక్కడా అని ముఖ్యమంత్రి ప్రశ్నించారు. పిలిచారా లేదా అని కలెక్టర్‌ని అడిగారు. ఎంత బిజీగా ఉన్నా ప్రజలకి దూరం అవకూడదంటూ కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడును ఉద్దేశించి సీఎం వ్యాఖ్యానించారు. జూమ్‌లో అయినా జాయిన్ అవ్వాల్సిందని చంద్రబాబు సూచించారు.

మరోవైపు రాబోయే రోజుల్లో కరెంట్ డిమాండ్ దృష్ట్యా విద్యుత్ మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడంపై విద్యుత్ సంస్థలు దృష్టి సారించాయి. పెరుగుతున్న విద్యుత్ డిమాండ్?ని తీర్చే దిశగా చర్యలు చేపట్టనున్నాయి. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలో కూడా వృద్ధిని సాధించడంలో నాణ్యమైన నమ్మకమైన 24/7 గంటల కరెంట్ సరఫరాలో కీలక పాత్ర పోషించనున్నాయి. ఏపీలో గణనీయంగా పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన నాణ్యమైన, నిరంతరాయ విద్యుత్ అందించడమే లక్ష్యంగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాయి. రాజధాని ప్రాంతాన్ని అభివృద్ధి చేసేందుకు కూటమి ప్రభుత్వం క్రమక్రమంగా అడుగులు ముందుకు వేస్తోంది. ఇందులో భాగంగా రాజధాని ప్రాంతంలో తాళ్లాయపాలెంలో 400/220 కెవి గ్యాస్ ఇన్సులేటెడ్ విద్యుత్ ఉపకేంద్రాన్ని సర్కార్ నిర్మించింది. ఈ కేంద్రాన్ని ట్రాన్స్‌మిషన్ కార్పొరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ లిమిటెడ్ తాళ్లాయపాలెంలో ఏర్పాటు చేసింది. ఇప్పటి వరకు రాజధాని ప్రాంతానికి 220/132/33కేవీ తాడికొండ కేంద్రం నుంచి కరెంట్ సరఫరా అవుతోంది. ప్రస్తుతం నిర్మించిన 400/220 విద్యుత్ కేంద్రంతో పాటు నేలపాడులో 220/33 కేవీ విద్యుత్ కేంద్రాన్ని కూడా నిర్మించాలని సర్కార్ నిర్ణయించింది. వీటి ద్వారా రాజధాని ప్రాంతంలోని అన్ని ప్రాంతాలకు విద్యుత్ సరఫరా అవుతుంది.

# గ్రామ వాలంటీర్ల అంశమే లేదు

-మొదటిపేజీ తరువాయి

ఎలాంటి ఆదేశాలు లేని కారణంగా వారికి ఏమీ చేయలేకపోతున్నామని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని సర్పంచుల సంఘాల నేతలతో మంగళగిరిలోని తన క్యాంపు కార్యాలయంలో ఆయన సమావేశం అయ్యారు.

సర్పంచుల సంఘాలు లేవనెత్తిన సమస్యలు, డిమాండ్లపై చర్చించారు. వాలంటీర్లు, సచివాలయ సిబ్బందిని గ్రామ సర్పంచి పరిధిలోకి తీసుకురావాలన్న డిమాండ్?పై స్పందించారు. సచివాలయ సిబ్బందిని గ్రామ పంచాయతీ పరిధిలోకి తెచ్చేందుకు అభ్యంతరం లేదన్నారు. గ్రామాల స్వయం సమృద్ధి కోసం మొక్కల పెంపకాన్ని భారీ స్థాయిలో చేపడుతున్నట్లు వివరించారు. కలప ద్వారా వచ్చే ఆదాయంతో పంచాయతీలకు నిధుల కొరత లేకుండా చూస్తామన్నారు.

ఆయన సహకారంతోనే గ్రామాల అభివృద్ధి: సర్పంచుల కోసం అమరావతిలో రెండు ఎకరాల్లో కమ్యూనిటీ హాలు, శిక్షణ కేంద్రం ఏర్పాటు చేస్తామని తెలిపారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆర్థిక సంఘం నిధులను నేరుగా పంచాయతీల ఖాతాకే జమ చేస్తున్న విషయం గుర్తు చేశారు. సర్పంచుల డిమాండ్లలో కీలకమైనవి గుర్తించి పూర్తిచేశామని తెలిపారు. కేరళ అధికారి కృష్ణతేజను డిప్యుటేషన్‌పై తీసుకొచ్చామన్న పవన్, ఆయన సహకారంతోనే గ్రామాల అభివృద్ధికి ప్రణాళికలు రచిస్తున్నామని స్పష్టం చేశారు. నా పేషీలో ప్రజలకు మేలు చేద్దామన్న అధికారులు ఉండటం నా అదృష్టమని కొనియాడారు. ఎంపీ నిధుల ద్వారా కమ్యూనిటీ హాళ్ల నిర్మాణాలు పూర్తిచేస్తామని అన్నారు.

2014-19 పనులకు గత ప్రభుత్వం నిధులు విడుదల చేయలేదన్న పవన్, గత ప్రభుత్వం పెండింగ్ నిధులు కూడా విడుదలకు కేబినెట్‌లో నిర్ణయించామని వెల్లడించారు. సర్పంచులకు ప్రథమ పౌరులు స్థానం ఇవ్వాలని, పంచాయతీలకు నిధులు ఎక్కువ కావాలని అన్నారు. స్వయం పోషక పంచాయతీలుగా ఎదగాలని తెలిపారు. 12 వేల 900 పంచాయతీల్లో నిధులను గత ప్రభుత్వం వాడేసుకుందని ఆరోపించారు. ఇతర అవసరాలకు రూ.8,629 కోట్లు మళ్లించేశారని, ఈ అంశాలను సీఎం, ఆర్థికశాఖ దృష్టికి తీసుకెళ్తానని పేర్కొన్నారు.

పంచాయతీలకు మరో 750 కోట్లు: మరో నెల రోజుల్లో రూ.750 కోట్లు పంచాయతీల ఖాతాలకే రాబోతున్నాయని, ప్రధాని కూడా గ్రామీణాభివృద్ధికి ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు. గత ప్రభుత్వం బాధ్యత లేకుండా ఇష్టారాజ్యంగా చేసేసిందని, సరిచేయడానికి చంద్రబాబు అనుభవం కీలకంగా మారిందని కొనియాడారు.



పంచాయతీల బలోపేతానికి చంద్రబాబు నాయకత్వంలో పనిచేస్తున్నామని పవన్ అన్నారు. అసలు ఉద్యోగాల్లోనే లేరంటే, రద్దు అనే అంశం ఎక్కడుందని ప్రశ్నించారు. జల్‌జీవన్ మిషన్ ద్వారా ప్రతి గ్రామంలో తాగునీరు అందిస్తామన్న పవన్, చెరువుల్లో పూడికలు తీసి నీరు కలుషితం కాకుండా చూడాలన్నారు. పంచాయతీరాజ్ వ్యవస్థలో అవినీతిని నిర్మూలించేలా చర్యలు తీసుకుంటామని అన్నారు.

**వైసీపీ మోసం..**

12వేల 900 గ్రామ పంచాయతీల్లో నిధులను గత ప్రభుత్వం వాడేసుకుందని..8629 కోట్ల రూపాయలు వారు ఇతర అవసరాలకు మళ్లించేశారని వివరించారు. ఈ అంశాలను సీఎం, ఆర్థిక శాఖ దృష్టికి తీసుకువెళతానన్నారు. మరో నెల రోజుల్లో 750 కోట్లు పంచాయతీల ఖాతాలకే రాబోతున్నాయని తెలిపారు. ప్రధాని కూడా గ్రామీణాభివృద్ధికి ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నారని.. గత ప్రభుత్వం ఏమాత్రం బాధ్యత లేకుండా ఇష్టారాజ్యంగా ఉన్నారని వ్యాఖ్యానించారు. దీనిని సరి చేయడానికి సీఎం చంద్రబాబు అనుభవం ఇప్పుడు కీలకంగా మారిందన్నారు. పంచాయతీ రాజ్ వ్యవస్థను పూర్తిగా బలోపేతం చేసేలా చంద్రబాబు నాయకత్వంలో తాము పని చేస్తున్నామని తెలిపారు. మరోసారి అధ్యయనం చేసిన తర్వాత సర్పంచుల డిమాండ్లపై ఒక స్పష్టత ఇస్తానన్నారు. గ్రామ సచివాలయాలు సమాంతర వ్యవస్థలుగా మారాయిని.. ప్రభుత్వ ఉద్యోగులు కాబట్టి.. వారిని ఏ విధంగా వినియోగించాలనేది ఆలోచన చేస్తామన్నారు. గ్రామ వాలంటీర్లను జగన్ ప్రభుత్వం మోసం చేసి పెట్టుకుందన్నారు. ప్రభుత్వ రికార్డుల్లో ఎక్కడా గ్రామ వాలంటీర్ల అంశమే లేదని స్పష్టం చేశారు. వారు అసలు ఉద్యోగాల్లోనే లేరంటే.. ఇక రద్దు అనే అంశం ఎక్కడ ఉంటుందన్నారు.

**యాభై ఏళ్ళలో..**

సర్పంచ్, ఎంపీటీసీ, ఎంపీపీ, జడ్పీటీసీలకు వేతనాలు పెంపుపై కూడా కసరత్తు చేస్తున్నామన్నారు. అయితే పంచాయతీలలో కూడా ఆదాయ వనరులు పెంచుకుని ఆర్థికంగా ఎదగాలన్నారు. వచ్చే యాభై ఏళ్ళలో కలప అవసరం చాలా ఉంటుందని తెలిపారు. అందువల్ల గ్రామాలలో వెదురుబొంగులను పెంచి.. బయో డీజిల్ తయారీకి సరఫరా చేసేలా చేయాలని సూచించారు. ప్రతి గ్రామం నుంచి కలపను పెంచేలా లక్ష్యాలను నిర్దేశిస్తే ఆదాయం వస్తుందని తెలిపారు. పంచాయతీల అభివృద్ధి సభల్లో సర్పంచ్ లకు ప్రాధాన్యత ఇవ్వడం లేదని చెబుతున్నారని..కొన్ని చోట్ల రాజకీయ కారణాలతో ఆపుతున్నట్లు తన దృష్టికి వచ్చిందన్నారు. అధికారులే ప్రోటోకాల్ పాటించేలా సమన్వయం చేసుకోవాలన్నారు. కేంద్ర ప్రభుత్వం పంచాయతీలకు ఇచ్చిన 35వేల కోట్లు గత ప్రభుత్వం వాడేసుకుందని.. నాయకులు, పాలకులు చేసిన తప్పులకు.. ఎకౌంట్ బులిటీ లేకుండా పోయిందని అసహనం వ్యక్తం చేశారు. అసలు ఆ నిధులు ఎటు మళ్లించారో కూడా లెక్కలు తేలడం లేదన్నారు. ఈ అంశాలను సీఎం దృష్టికి తీసుకువెళ్లి ఒక చర్చ జరిగేలా చూస్తామన్నారు.

**డీఎస్పీ స్థాయి అధికారిని..**

జలజీవన్ మిషన్ ద్వారా ప్రతి గ్రామంలో తాగు నీరు అందిస్తామని తెలిపారు. ప్రతి ఇంటికీ 24గంటలూ నీరు రావాలనేది ప్రధాని ఆకాంక్ష, సంకల్పమన్నారు. వాటర్ పైప్ డిజైనింగ్ లో చాలా చోట్లా తప్పులు జరుగుతున్నాయని.. టెక్నాలజీ సాయంతో పర్మినెంట్ గా ఉండే విధంగా వాటర్ పైప్ లైన్ ఉండాలని అన్నారు. గ్రామాలలో చెరువుల్లో పూడికలు తీసి.. నీరు కలుషితం కాకుండా రక్షించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. వర్షపు నీరు కూడా మంచినీరు మార్చుకనేలా నెల రోజుల్లోనే పనులు చేపడతామని తెలిపారు. మైనింగ్, ఇసుక రవాణా అంశాలలో ఆయా గ్రామాలకే సీనరేజ్ వచ్చేలా చూస్తామన్నారు. గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా పంచాయతీల అబివృద్ధికి పని చేస్తున్నామన్నారు. వేడుకలకు మైనర్ పంచాయతీలకు 100 నుంచి పది వేలు, మేజర్ పంచాయతీలకు 250 నుంచి 25వేలు ఇచ్చేలా చేశామని..గ్రామాలలో ఎటువంటి అభివృద్ది జరిగినా.. సర్పంచ్‌లకు ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులను ఆదేశిస్తామన్నారు. ప్రజలతో ఎన్నుకోబడిన ప్రజాప్రతినిదులకు సరైన ప్రాతనిధ్యం ఇవ్వాలన్నారు. పంచాయతీరాజ్ యాక్ట్ ను గతంలో నిర్వీర్యం చేసుకుంటూ వెళ్లారని..గ్రామాలలో జరిగే పనులన్నీ ప్రజలకు కూడా తెలిసేలా బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. సోషల్ ఆడిట్‌కు డీఎస్పీ స్థాయి అధికారిని నియమించామని తెలిపారు. పంచాయతీరాజ్ వ్యవస్థలో అవినీతిని నిర్మూలించే విధంగా చర్యలు చేపడుతున్నామన్నారు.

# వైసీపీ సంచలన నిర్ణయం... ఎమ్మెల్సీ ఎన్నికలకు దూరం

**అమరావతి:** ఆంధ్రప్రదేశ్‌లో త్వరలో జరుగనున్న ఎమ్మెల్సీ ఎన్నికలను బహిష్కరిస్తూ వైసీపీ కీలక నిర్ణయం తీసుకుంది. . కృష్ణా-గుంటూరు, తూర్పుగోదావరి-పశ్చిమగోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు దూరంగా ఉండాలని నిర్ణయించింది. దీనిపై మాజీ మంత్రి పేర్ని నాని మీడియాతో మాట్లాడారు. ఏపీలో గుంటూరు-కృష్ణా, ఉమ్మడి గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు ఎన్నికల సంఘం కసరత్తు చేస్తుంది. ఈ సందర్భంగా వైసీపీ కూడా ఎన్నికలకు సన్నద్ధం అవుతుండగా సడెన్‌గా రెండు జిల్లాల్లో ఎన్నికలను బైకాట్ చేస్తున్నట్లు వైసీపీ నాయకుడు, మాజీ మంత్రి పేర్నినాని ప్రకటించడం సంచలనంగా మారింది .ఏపీలో అప్రజాస్వామిక పాలన నెలకొందని, కూటమి ప్రభుత్వంలో శాంతిభద్రతలు క్షీణించాయని విమర్శించారు. ఈ నేపథ్యంలో, ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయరాదని వైసీపీ నిర్ణయించుకుందని పేర్ని నాని స్పష్టం చేశారు.

రాష్ట్రంలో శాంతియుత వాతావరణం లేదని, తమ నేతలను,కార్యకర్తలను అక్రమ కేసులతో వేధిస్తున్న పరిస్థితుల్లో బైకాట్ నిర్ణయం తీసుకున్నామని పేర్నినాని గురువారం తాడేపల్లిలోని వైసీపీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. ఏపీలో అప్రజాస్వామిక పాలన కొనసాగుతుందని, ఉప ముఖ్యమంత్రి



పవన్‌కల్యాణ్ వాపోవడం రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులకు అద్దం పడుతుందని వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో శాంతి భద్రతల విషయంలో అత్యంత దయనీయ పరిస్థితిని ఎదుర్కొంటుందని ఆరోపించారు. అప్రజాస్వామికంగా పోలీసులను అడ్డంగా పెట్టి వైసీపీ రాజకీయ నాయకులపై వేధింపులకు పాల్పడుతున్న దృష్ట్యా వైసీపీ ఎమ్మెల్సీ పోటీ నుంచి దూరంగా ఉంటున్నట్లు తెలిపారు.

## ఇవి అందరూ అంటున్న మాటలే

-మొదటిపేజీ తరువాయి

ప్రశ్నించకూడదా? ప్రభుత్వ ఆస్తులను అమ్మేస్తుంటే ఎవరూ నిలదీయకూడదా? అంటూ ధ్వజమెత్తారు.

"విద్య వద్దు... మద్యం ముద్దు అని ఓ పిల్లవాడు పోస్టు పెట్టాడు. ఆ సోషల్ మీడియా యాక్టివిస్ట్ చెప్పిన మాటల్లో తప్పేముంది? నిజమే కదా... అమ్మ ఒడి ఇవ్వడంలేదు, విద్యా దీవెన ఇవ్వడంలేదు, వసతి దీవెన ఇవ్వడంలేదు. నాన్నకు ఫుల్లు... అమ్మకు నిల్లు అని ఆ పోస్టులో ఉంది... అందులో ఏం తప్పుంది? చంద్రబాబు గారి అభిమానుల మనోభావాలను దెబ్బతీసే విధంగా ఆ పోస్టు ఉందని కేసు పెట్టారు.

మరో పోస్టును ఫార్వార్డ్ చేసినా కేసు పెట్టారు. జనసేన నేతలతో బలవంతంగా కాళ్లు పట్టించుకుంటున్న టీడీపీ నేతలు... అని ఆ పోస్టులో ఉంది. ఇలాంటివి అన్ని టీవీ చానళ్లలో కూడా వచ్చాయి. ఆ విధంగా వచ్చిన దాన్ని వీళ్లు ఫార్వార్డ్ చేశారంతే! పాపం... వాళ్ల మీద కూడా కేసు పెట్టేశారు.

మరో సోషల్ మీడియా యాక్టివిస్టు... చంద్రబాబు, పవన్ విజయవాడ వరదల పేరుతో రూ.534 కోట్ల ప్రజాధనం లూటీ చేశారని... కేవలం కొవ్వొత్తులు, అగ్గిపెట్టెలకే రూ.23 కోట్లు ఖర్చు అని ఆ వ్యక్తి పేర్కొన్నాడు. ఇవి అందరూ అంటున్న మాటలే. ఈ పోస్టు పెట్టినందుకు కూడా కేసు బుక్ చేశారు. తిరుమల ఆలయంలో చంద్రబాబు తలపై పట్టువస్త్రాలు పక్కకు ఒరిగితే.... లడ్డూ వ్యవహారంలో చంద్రబాబు అసత్యప్రచారం వెంకటేశ్వరస్వామికి కూడా నచ్చలేదు... అందుకే పట్టువస్త్రాలు పక్కకి పడిపోయాయి అంటూ మరో సోషల్ మీడియా యాక్టివిస్టు పోస్టు చేశాడు... పాపం, అంతకంటే అతడేమీ అనలేదు... కానీ అతడిపైనా కేసు పెట్టేశారు. వారం రోజులుగా ఈ తంతు విచ్చలవిడిగా జరుగుతోంది. 101 మందిని బుక్ చేసేశారు. ఏడేళ్ల లోపు శిక్ష పడే కేసుల విషయంలో సుప్రీంకోర్టు స్పష్టమైన మార్గదర్శకాలు ఇచ్చింది. ఇలాంటి కేసుల్లో ఇష్టం వచ్చినట్టు ఇంటికొచ్చి అరెస్ట్ చేయకూడదు, ఇష్టంవచ్చినట్టు అరెస్ట్ చేసి తీసుకెళ్లకూడదు... ఇలా ఏడేళ్ల లోపు శిక్ష పడే కేసులకు ఓ ప్రొసీజర్ ఉంది. 41ఏ కింద నోటీసులు ఇచ్చి విచారణ చేయాలి. విచారణ జరిపిన తర్వాత ఒకవేళ నిజంగా అరెస్ట్ చేయాల్సిన అవసరమే వస్తే... ముందు వారెంట్ జారీ చేయాలి, ఆ తర్వాత మేజిస్ట్రేట్ పర్మిషన్ తీసుకోవాలి... ఇవి నేను చెబుతున్నవి కాదు... ఇవి సుప్రీంకోర్టు ఆదేశాలు. కానీ ఎక్కడా ఆదేశాలు పాటిస్తున్న దాఖలాలు కనిపించడంలేదు. ప్రశ్నించే గొంతుకలు నొక్కేసే విధంగా అక్రమ కేసులు, అక్రమ నిర్బంధాలకు పాల్పడుతున్నారు" అంటూ జగన్ విమర్శనాస్త్రాలు సంధించారు.

**ఎలా మంత్రి అయ్యాడోనంటూ**
**పవన్‌కల్యాణ్‌పై వైఎస్ జగన్ ఘాటు వ్యాఖ్యలు**

అమరావతి : ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్‌పై వైసీపీ అధ్యక్షుడు , మాజీ సీఎం వైఎస్ జగన్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. అసలు మంత్రిగా ఎలా అయ్యారోనని, ఇంతకు ఆయనకు తెలివి ఉందా లేదోనని పేర్కొన్నారు. తాడేపల్లి నివాసంలో గురువారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఇటీవల సరస్వతి సిమెంట్ కంపెనీ భూముల పరిశీలించి చేసిన పవన్ వ్యాఖ్యలకు కౌంటర్ ఇచ్చారు. సరస్వతి భూముల్లో ఎలాంటి ఆక్రమణలు లేవని స్వయాన తహసీల్దార్ ప్రకటించారని వెల్లడించారు. అధిక ధర చెల్లించి రైతుల వద్ద భూములను కొనుగోలు చేశానని వివరించారు. పర్యావరణశాఖకు మంత్రిగా ఉండి వాస్తవాలు తెలుసుకోకుండా భూముల లీజు గురించి తప్పుగా మాట్లాడడం దౌర్భాగ్యకరమని ఎద్దేవా చేశారు. 2014లోనే కేంద్రం భూముల లీజును 50 ఏళ్లకు పెంచిందని గుర్తు చేశారు. సిమెంట్ ఫ్యాక్టరీకి నీళ్లు, కరెంట్ ఇవ్వడం ప్రభుత్వ బాధ్యతని పేర్కొన్నారు. సరస్వతి భూములపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్‌ఫెయిల్ అయితే సంబంధిత మంత్రిని ప్రశ్నించాల్సింది కాదని చంద్రబాబును ప్రశ్నించాలని పవన్‌కు సూచించారు. చంద్రబాబును ప్రశ్నించే ధైర్యం పవన్‌కు లేదని, సినిమా డైలాగ్‌లు కొట్టమంటే కొడుతారని విమర్శించారు. రాష్ట్రంలో చీకటి రోజులు నడుస్తున్నాయని, ప్రశ్నించే వాళ్లు లేకుండా చేయాలని కూటమి ప్రభుత్వం ప్రయత్నిస్తుందని అన్నారు. ఐదు నెలలకాలంలో అందరినీ మోసం చేస్తున్నారని , అన్ని వ్యవస్థలను నీరుగార్చారని మండిపడ్డారు. స్వాతంత్ర్యం వచ్చాక ఇంత దారుణమైన పరిస్థితులు ఎప్పుడు లేవని పేర్కొన్నారు. అనతికాలంలోనే జమిలి ఎన్నికలు వచ్చే అవకాశముందని, ఈ ప్రభుత్వం పడిపోవచ్చు. అధికారంలోకి వచ్చేది మేమే. అప్పుడు అందర్నీ బయటకు తీస్తాం. సప్తసముద్రాలైన దాటి పట్టుకొస్తామని వెల్లడించారు. పోలీసులు బాధితులకు అన్యాయం చేస్తే చూస్తూ ఊరుకోబోమని, బాధితుల ఉసురు మంచిది కాదు హితవు పలికారు.

## రాజధాని నిర్మాణానికి సహకరించాలి


-మొదటిపేజీ తరువాయి

నిర్మాణాలకు కొంత మేర ఇబ్బందికర పరిస్థితులు ఏర్పడిన నేపథ్యంలో స్వయంగా మంత్రి నారాయణ రంగంలోకి దిగారు. భూములు ఇవ్వకుండా భయంతో, అనుమానాలతో ఉన్న రైతుల ఇళ్లకు మంత్రి నారాయణ వెళ్లి అన్నదాతలను కలుస్తున్నారు. ల్యాండ్ పూలింగ్, రాజధాని నిర్మాణం ఆవశ్యకతను వివరిస్తున్నారు. ప్రస్తుతం విజయవాడలో ఉన్న రాజధాని రైతు అనుమోల్ గాంధీ నివాసానికి మంత్రి వెళ్లి కలిశారు. రాజధాని అమరావతి ప్రాముఖ్యత, రాజధాని నిర్మాణం ఆవశ్యకతపై వివరించి.. రాజధానికి ఇవ్వాల్సిన భూములు ఇవ్వాలని వినతి చేశారు.

ఇక ఇప్పటికే రాజధాని గ్రామాల్లో ఇప్పటి వరకు భూములు ఇవ్వని రైతుల ఇళ్లకు వెళ్లి పలువురిని స్వయంగా కలిసి... రాజధానికి భూములు ఇచ్చి రాజధాని నిర్మాణానికి సహకరించాలని నారాయణ చేస్తున్న ప్రయత్నాలు ఫలిస్తున్నట్లుగా తెలుస్తోంది. గత పదేళ్ల పాటు భూములిచ్చేందుకు నిరాకరించిన రైతులు ఇప్పుడు కాస్త మెత్తబడుతున్నట్లు సమాచారం. మంత్రి నారాయణ స్వయంగా ఇంటికెళ్లి.. భూముల విషయంలో ఆయన అడిగిన తీరుకు కొంతమంది రైతులు మెత్తబడి భూములు ఇచ్చేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. మంత్రి నారాయణ చేస్తున్న ఈ ప్రయత్నం పూర్తి స్థాయిలో సక్సెస్ అయితేనే రాజధాని నిర్మాణం వేగవంతం అవుతుంది. మరి మంత్రి నారాయణ చేస్తున్న ప్రయత్నం ఏ మేరకు సక్సెస్ అవుతుందో చూడాలి మరి.

## విశాఖ శారదా పీఠానికి వైసీపీ ప్రభుత్వం కేటాయించిన 15 ఎకరాలు స్వాధీనం

**అమరావతి:** విశాఖ శారదా పీఠానికి వైసీపీ ప్రభుత్వం కేటాయించిన 15 ఎకరాలను రెవిన్యూ శాఖ స్వాధీనం చేసుకుంది. భీమిలి మండలం కొత్తవలసకు సమీపంలో రిషికొండ వద్ద 15 ఎకరాలను ఎకరా లక్ష రూపాయలకు శారదా పీఠానికి జగన్ ప్రభుత్వం కట్టపెట్టిన సంగతి తెలిసిందే. ఎకరా 15 కోట్లు విలువ చేసే భూమిని లక్ష రూపాయలకు దారాదత్తం చేయడంపై కూటమి ప్రభుత్వం దర్యాప్తు చేసింది.



**అసహనం..**

దర్యాప్తు నివేదిక అందిన తర్వాత భూమిని స్వాధీనం చేసుకోవాలని రెవిన్యూ శాఖకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. 225 కోట్ల రూపాయల విలువ చేసే భూమిని 15 లక్షలకు కట్టపెట్టడంపై ప్రభుత్వం అసహనం వ్యక్తం చేసింది. నిన్న భూమిని పంచనామా చేసి ఈరోజు స్వాధీనం చేసుకున్నట్లు రెవిన్యూ స్పెషల్ ఛీఫ్ సెక్రటరీ సిసోడియాకి రెవిన్యూ అధికారులు సమాచారం పంపించారు.

**15 లక్షలకే..**

గత వైసీపీ ప్రభుత్వం విశాఖ పీఠాధిపతి స్వరూపానందకు విశాఖలో రూ. 225 కోట్లు విలువచేసే 15 ఎకరాలను కేవలం రూ. 15 లక్షలకు కట్టబెట్టింది. ఆ సమయంలో ధర నిర్ణయించాలని అప్పటి కలెక్టర్ ను జగన్ ప్రభుత్వం కోరగా.. రిజిస్ట్రేషన్ విలువ పరిగణలోకి తీసుకుని ఎకరాకు రూ. 1.8 కోట్లు ఇవ్వొచ్చని సిఫార్సు చేశారు. కానీ నాటి సీఎం జగన్ ఎకరాను కేవలం లక్ష రూపాయాలకే ఇచ్చేశారు. అంటే. 15 ఎకరాలను రూ. 15 లక్షలకే ఇచ్చేశారు. అప్పట్లో దీనిపై పెద్ద ఎత్తున విమర్శలు వినిపించాయి.

**భూములు స్వాధీనం..**

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత శారదా పీఠానికి కేటాయించిన భూములపై విచారణ చేసింది. ఈ క్రమంలోనే నిబంధనల ఉల్లంఘన జరిగినట్లు తేల్చింది. గత మంత్రివర్గ సమావేశంలో కూటమి ప్రభుత్వం ఈ భూముల కేటాయింపులను రద్దు చేయాలని తీర్మానించగా.. రెవెన్యూ శాఖ అందుకు తగినట్టుగా చర్యలు తీసుకుంది. తాజాగా, విశాఖ శారదా పీఠానికి వైసీపీ ప్రభుత్వం కేటాయించిన 15 ఎకరాలను రెవిన్యూ శాఖ అధికారులు స్వాధీనం చేసుకున్నారు.

షణ్ముఖ వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు తెలుగు దినపత్రిక
ప్రకాశం



## పీడీఎస్ రైస్ బ్యాగుల పట్టివేత

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 7)
ఈ నెల 6వ తేదీ అర్ధరాత్రి విశ్వసనీయ సమాచారం మేరకు ఒంగోలు విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ ఏఎస్పీ కులశేఖర్ ఆదేశాలు మేరకు విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు, ఈడీటీ దర్శివారు వారు బొద్దికూరపాడు నుండి రాజంపల్లి పోవు రహదారిలో చింతలపాలెంనకు దగ్గరలో రోడ్డు పై ఏపీ16టిడబ్ల్యూ6324 లారీని తనిఖీ చేయగా అందులో వివిధ రంగులు గల ప్లాస్టిక్ బ్యాగులు, గన్ని బ్యాగులు, పీడీఎస్ బియ్యం ఉన్నాయి. వాహన డ్రైవర్ షేక్ ఇస్మాయిల్, ఆర్గనైజర్, లారీ ఓనర్ అండ్ ట్రాన్స్పోర్టర్ అయినా రావికింది లక్ష్మి నారాయణలు ఇచ్చిన వాంగ్మూలం (తరువాయి 4లో...)

# పీసీపల్లి రోడ్లకు మహార్దశ

**రూ.1.90 కోట్లతో సిసి రోడ్లు**
**శరవేగంగా సాగుతున్న సిసి రోడ్ల పనులు**
**ఎమ్మెల్యే ఉగ్రకు ప్రశంసలు**
**నేడు పీసీపల్లికి ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర రాక**








(షణ్ముఖ వెలుగు, కనిగిరి, నవంబర్ 7)
పీసీపల్లి అభివృద్ధి కి ఆమడదూరంలో ఉంది. శిధిలావస్థ రోడ్లతో ప్రజలు అల్లాడిపోతున్నారు. చినుకుపడితే చిత్తడిగా మారి అడుగు తీసి అడుగు వేయలేని పరిస్థితి. ఆ రోడ్లలో ప్రయాణిం చాలంటే హడలిపోవా ల్సిందే....గత ఐదేళ్ళ పాలనలో తట్ట మట్టి పోసిన పాపాన పోలేదు. మండల పరిషత్, పంచాయతీ నిధులను సైతం స్వాహా చేశారే గాని పనులు చేసిన పరిస్థితే లేదు. ఎమ్మెల్యేగా ఎన్నికైన డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి పీసీపల్లి రోడ్లను కల్లారా చూసి రూ.1.90 కోట్ల నిధులను మంజూరు చేశారు. ఆ నిధులతో రోడ్ల పనులు శరవేగంగా సాగుతు న్నాయి. మండల ప్రజలు ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్ళాలంటే గుంతల రోడ్లలో సర్కస్ ఫీట్లు చేయాల్సిన పరిస్థితి ఉంది. రూ.1.90 కోట్లతో పీసీపల్లిలోని అన్ని ప్రధాన రహదారులు సిసి రోడ్లుగా మారుతుండడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఎమ్మెల్యే ఉగ్ర కృషితో సిసి రోడ్లు పనులు జరుగుతుండడంతో ఆయ నకు రుణపడి ఉన్నామని పంచాయతీ ప్రజలు చెబుతున్నారు. దశా బ్ధాల కోరిక నేడు కార్యరూపం దాల్చింది. సిసి రోడ్లు పనులు శరవేగంగా జరుగుతుండడంతో ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. మండల కేంద్రమైన పీసీపల్లిలో కూడా గ్రామ సచివాలయం, ఆర్‌బికె లు నిర్మించారు. కానీ రోడ్డు వేయకుండా వదిలేయడంతో సచివాలయ ప్రాంతం చెరువును తలపిస్తుంది. వర్షాకాలంలో కార్యాలయానికి వెళ్ళాలంటే నడుము లోతు నీటిలో వెళ్ళాల్సిన పరిస్థితి నెలకొంది. సచివా లయాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే యుద్ధ ప్రాతిపదికన గ్రావెల్ రోడ్లు వేయాలని అధికారులను ఆదేశించారు. గురువారం సచివాలయానికి వెళ్ళే రోడ్డుతో పాటు ఆ ప్రాంతాన్ని గ్రావెల్‌తో నింపుతున్నారు. సచివాలయ ఉద్యోగులు సైతం మా కష్టాలు తీరుతున్నాయని ఆనందం వ్యక్తం చేస్తున్నారు. పీసీపల్లి గ్రామ పంచాయతీలో నిధులు పుష్కలంగా ఉన్నాయి. కానీ పనులు చేయకుండానే మరమ్మత్తుల పేరట రూ.18 లక్షల నిధులు స్వాహా చేశారు. కానీ సచివాలయానికి వెళ్ళే రోడ్డుకు, ప్రాంగణంలో తట్ట మట్టి పోయలేదు. ప్రజల బాగోగులుతో మాకేం పని అని, దీపం ఉన్నప్పుడే ఇళ్ళు చక్కబెట్టుకోవాలన్న చందంగా గత ప్రజాప్రతినిధులు వ్యవహరించారు. పీసీపల్లి పంచాయతీలో షాడో సర్పంచ్‌గా వ్యవహరించి ఓ న్యాయవాది అవినీతికి అడ్డు అదుపు లేకుండా పోతుందనే ప్రచారం సాగుతుంది. ఎమ్మెల్యే చొరవతో సచివాలయ ప్రాంగణం సుందరంగా తీర్చిదిద్దుతున్నారు.

పీసీపల్లి సెంటర్‌లో బస్ షెల్టర్ ఆక్రమణలకు గురై మద్యం ప్రియులకు అడ్డాగా మారింది. ఆ బస్ షెల్టర్‌ను బాగు చేసి ప్రజలకు ఉపయోగకరంగా చేశారు. పీసీపల్లిలో ఉగ్ర అభివృద్ధి మార్క్ స్పష్టంగా కనిపిస్తోంది. గత ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ స్థానికేతరుడు కావడం, రాజకీయాన్ని వ్యాపారం చేయడంతో అభివృద్ధి ఆనవాళ్ళే లేవు.

### ఎమ్మెల్యే ఉగ్రకు రుణపడి ఉన్నాం
### టీడీపీ నేత సుబ్బారావు




ఎమ్మెల్యే ఉగ్రకు పీసీపల్లి పంచాయతీ ప్రజలు రుణపడి ఉన్నారు. ప్రధాన రోడ్లతో పాటు కమ్మవారిపల్లి, కస్తూరిబా మెయిన్ రోడ్డు, దళిత వాడలకు సిసి రోడ్లు మంజూరు చేశారు. మండల ప్రజలకు రాకపోకలు సులభతరం అయ్యాయి. పీసీపల్లికే రూ.1.90 కోట్లు మంజూరు చేసిన ఎమ్మెల్యే ఉగ్రకు టిడిపి నాయకులు, మాజీ ఎంపిటిసి సభ్యులు వేమూరి సుబ్బారావు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

### నేడు పీసీపల్లికి ఎమ్మెల్యే ఉగ్ర రాక

కనిగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి శుక్రవారం పీసీపల్లికి రానున్నారు. ప్రజాదర్బార్ కార్యక్రమం వాయిదా పడడంతో పీసీపల్లి మండలానికి రాలేదు. శుక్రవారం జరిగే మండల పరిషత్ సమావేశానికి ఎమ్మెల్యే వస్తుండడంతో ఆయనకు స్వాగతం పలికేందుకు టీడీపీ కార్యకర్తలు, ప్రజలు సిద్ధంగా ఉన్నారు.






## సబ్ స్టేషన్ ఏర్పాటుతో 3.25 లక్షల మంది వినియోగదారులకు లబ్ధి

**రూ.35.50 కోట్లతో ప్రాజెక్టు నిర్మాణం**
**మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి**
**వర్చువల్‌గా ప్రారంభించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు**



(షణ్ముఖ వెలుగు, కొనకనమిట్ల, నవంబర్ 7)
రూ.35.50 కోట్లతో నిర్మించనున్న సబ్ స్టేషన్‌తో 3.25 లక్షల మంది వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ అందుతుందని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అన్నారు. గురువారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రాష్ట్రంలోని 13విద్యుత్ సబ్ స్టేషన్‌లను వర్చువల్‌గా బటన్ నొక్కి ప్రారంభించారు. 5 సబ్ స్టేషన్‌లకు శంకుస్థాపన చేశారు. అందులో భాగంగా మార్కాపురం నియోజకవర్గంలోని (తరువాయి 4లో...)

## పెంచిన విద్యుత్ ఛార్జీలను తగ్గించాలి

**లేకుంటే కాంగ్రెస్ పార్టీ పెద్ద ఎత్తున ఉద్యమిస్తుంది**
**దీపం పథకం పేరుతో ఇంటిని చీకట్లతో నింపుతున్న రాష్ట్ర ఎన్డీఏ కూటమి**
**డీసీసీ అధ్యక్షులు షేక్ సైదా**

4





## యర్రగొండపాలెంలో కోర్టు ఏర్పాటు అవశ్యం

(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం ఇన్‌ఛార్జి, నవంబర్ 7)
యర్రగొండపాలెం సబ్ డివిజన్ పరిధిలోని పుల్లలచెరువు, త్రిపురాంతకం, యర్రగొండ పాలెం మండలాల కక్షదారులకు వీలుగా యర్రగొండపాలెంలో ఒక మున్సిఫ్ మేజిస్ట్రేట్ కోర్టును ఏర్పాటు చేయాలనే కోరిక ఈ ప్రాంతంలో బలంగా వినిపిస్తోంది. ప్రస్తుతం మార్కాపురం కోర్టుకు ఈ ప్రాంతంలోని కక్షిదారులు వెళ్లాల్సి వస్తుండడంతో వ్యవ ప్రయాసలతో పలు ఇబ్బందులు పడుతున్నారు. గతంలో బ్రిటీష్ వారికాలంలో ఇక్కడ ఒక కోర్టుతో పాటు సబ్ జైలు కూడా ఉ ండేది. కాలక్రమేణా కోర్టును సబ్ జైలును ఎత్తివేశారు. అప్పట్లో కోర్టు హాలుగా ఉన్న భవనం నేడు తహశిల్దార్ కార్యాలయంగా మారింది. దీంతో రెవెన్యూ బాధ్యతలు నిర్వహణకు ఈ భవనం ఉపయోగ పడుతోంది. ఈ మూడు మండలాల పరిధిలోని పోలీస్ స్టేషన్లు సంబంధిత కేసులను మార్కాపురం కోర్టుకు తరలిస్తుండగా తీవ్ర ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వస్తుందని ప్రజలు పేర్కొంటున్నారు. అటవీ ప్రాంతంలో (తరువాయి 4లో...)

# సబ్ స్టేషన్ ఏర్పాటుతో 3.25 లక్షల మంది వినియోగదారులకు లబ్ధి





కొనకనమిట్ల మండలంలోని చినారికట్ల 132 కెవి సబ్ స్టేషన్‌ను వర్చువల్‌గా శంకుస్థాపన చేశారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియాతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 132కెవి సామర్థ్యం గల ఈ విద్యుత్ సబ్ స్టేషన్‌తో కొనకనమెట్ల, పొదిలి, మర్రిపూడి, కనిగిరి, హనుమంతునిపాడు మండలాల్లోని 3.25 లక్షల మంది వినియోగదారులు లబ్ధి పొందుతారని, రూ.35.50 కోట్ల రూపాయలతో ఈ ప్రాజెక్టును చేపట్టామన్నారు. ఈ ప్రాజెక్టుతో రైతులకు, గృహ వినియోగదారులకు ముఖ్యంగా మేలు చేకూరుతుందన్నారు. ఎటువంటి ట్రిప్స్ లేకుండా విద్యుత్ సరఫరా చేస్తామని తెలియజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, రాష్ట్ర మంత్రి నారా లోకేష్‌కు నియోజకవర్గ ప్రజల తరుపున ధన్యవాదాలు తెలిపారు. జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ట్రాన్స్ మిషన్ కార్పొరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ లిమిటెడ్ వారిచే జిల్లాలోని మార్కాపురం నియోజకవర్గం కొనకనమిట్ల మండలం చినారికట్ల పంచాయతీ సిద్దవరం వద్ద రూ.35.50 కోట్లతో నిర్మించనున్న 132/33 కె.వి విద్యుత్ ఉప కేంద్రాన్ని, సంబంధిత అనుసంధాన లైను పనులను గురువారం అమరావతి రాజధాని పరిధిలోని తాళయపాలెం 400/220 కెవి ఉప కేంద్రం నుండి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వర్చువల్‌గా ప్రారంభించడం జరిగిందన్నారు. ప్రధానంగా ఈ ప్రాంతంలో పెరుగుచున్న పారిశ్రామిక, వ్యవసాయ, గృహావసరాలను దృష్టిలో ఉంచుకొని అధిక స్థాయి వోల్టేజ్ సామర్థ్యంతో 132/33 కె.వి చినారికట్ల విద్యుత్ ఉప కేంద్రాన్ని ఏపి ట్రాన్స్కో నిర్మించుటకు అనుమతించడం జరిగిందన్నారు. ఈ విద్యుత్ ఉప కేంద్రం పరిసర మండలాలైన కొనకనమిట్ల, పొదిలి, మర్రిపూడి, కనిగిరి, హనుమంతునిపాడు మండలాలు వేగంగా అభివృద్ధి చెందుటకు అవకాశం ఉందన్నారు. ఈ విద్యుత్ ఉప కేంద్రం ఏర్పాటు ద్వారా ఈ ప్రాంతంలో గృహ, వ్యవసాయ రంగానికి మెరుగైన నాణ్యమైన విద్యుత్ అందించుట, ఓల్టేజి హెచ్చు తగ్గుల సమస్యలు, విద్యుత్ ప్రసార నష్టములు పరిష్కారంతో పాటు వ్యవసాయానికి పగటి పూట 9 గంటల నిరంతర విద్యుత్ సరఫరా చేయుటకు వీలు కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏపిసిపిడిసిఎల్ ఎస్ఈ వెంకటేశ్వరరావు, ట్రాన్స్‌కో ఎస్ఈ శ్రీనివాసరావు, కనిగిరి ఆర్డిఓ కేశవర్ధన్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు మూరబోయిన బాబురావు యాదవ్, గొట్లగట్టు సర్పంచ్ పెరికె సుఖదేవ్, మండల పార్టీ మాజీ అధ్యక్షులు తాతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, ముప్వా కాటం రాజు, పరిటాల సుబ్బయ్య, కిలారి బొంతయ్య, కోనంకి సాల్మన్, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్, పొదిలి మండల పార్టీ అధ్యక్షులు మీగడ ఓబుల్‌రెడ్డి, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వరికుంట్ల అనిల్, తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి ఆవులూరి యలమంద, జిల్లా ముస్లిం మైనార్టీ అధ్యక్షులు షేక్ రసూల్ మహమ్మద్, జిల్లా ప్రధాన కార్యదర్శి యర్రంరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, మాజీ శివాలయం కమిటీ ఛైర్మన్ సామంతపూడి నాగేశ్వరరావు, పొదిలి మండల తెలుగు యువత అధ్యక్షులు పోపూరి నరేష్, కాటూరి హనుమంతరావు, పొదిలి మండల ప్రధాన కార్యదర్శి కాటూరి శ్రీను, మాజీ వార్డు సభ్యులు జ్యోతి మల్లిఖార్జున, తానికొండ వెంకట్రావు, ముని శ్రీనివాసులు, ఇతర నాయకులు, కార్యకర్తలు, విద్యుత్ శాఖ అధికారులు, మండల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# పెంచిన విద్యుత్ ఛార్జీలను తగ్గించాలి

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 7)



పెంచిన విద్యుత్ ఛార్జీలను వెంటనే తగ్గించాలని ప్రకాశం జిల్లా డిసిసి అధ్యక్షులు షేక్ సైదా డిమాండ్ చేశారు. ప్రకాశం జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు షేక్ సైదా సారథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఇంధన సర్దుబాటు, విద్యుత్ కొనుగోలు చార్జీల పేరిట విద్యుత్ ఛార్జీలను భారీగా పెంచడం పై కిరోసిన్ లాంతర్లు, ప్లకార్డులతో గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట వినూత్నంగా నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ప్రజల సమస్యల్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు పలు నియోజకవర్గాల నుంచి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వివిధ రంగాల నాయకులు పాల్గొన్న ఈ నిరసనలో రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని తీవ్రంగా విమర్శిస్తూ ప్రజల కోసం నిలబడాలని ప్రతిజ్ఞ చేశారు. నాయకులు తమ ప్రసంగాల్లో ప్రజల ఆకాంక్షలను ప్రతిబింబిస్తూ, పెంచిన ఛార్జీలను తక్షణమే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజలు ఇప్పటికే పెరిగిన ద్రవ్యోల్బణం, పెరుగుతున్న ధరలు, నిరుద్యోగం వంటి సమస్యలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో ఇంధన సర్దుబాటు, విద్యుత్ కొనుగోలు ఛార్జీల పేరుతో విద్యుత్ చార్జీలను పెంచడం పేద, మధ్యతరగతి ప్రజలపై మరింత భారాన్ని మోపుతుందని అభిప్రాయపడ్డారు. ప్రకాశం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు షేక్ సైదా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల కష్టాలను పట్టించుకోకుండా ఇంధన ఛార్జీల పేరిట విద్యుత్ ఛార్జీలను విపరీతంగా పెంచడం సరికాదు. ఇది సామాన్య ప్రజలు, రైతులు, చిన్న వ్యాపారులు, ఉద్యోగులపై తీవ్రమైన ప్రభావం చూపుతుంది. విద్యుత్ ధరలు పెరగడం వలన వినియోగదారులకు అధిక భారంగా మారుతోంది" అని అన్నారు. ఉచిత గ్యాస్ సిలిండర్ల పేరుతో 2862 కోట్లు రాయితీ చూపించి విద్యుత్ ఛార్జీల పేరుతో కేవలం ఐదు నెలల కాలంలో 18 వేల కోట్ల రూపాయలు ప్రజల నుంచి దోపిడీ చేయడం సమంజసం కాదు. అధికారంలో కి వస్తే ఎన్డీఏ ప్రభుత్వం 35 శాతం విద్యుత్ ఛార్జీలు తగ్గిస్తామని మాట తప్పి ప్రజల మీద ట్రూ ఆప్ చార్జీల పేరుతో ఆర్థిక భారం మోపడం సమంజసం కాదు విద్యుత్ ఛార్జింగ్ తగ్గించకపోతే కాంగ్రెస్ పార్టీ పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తుందని ఎన్డీఏ ప్రభుత్వానికి సైదా హెచ్చరించారు. ఏపీ రాష్ట్ర అసంఘటిత కార్మికులు, ఉద్యోగులు కాంగ్రెస్ చైర్మన్ కైపు వెంకట కృష్ణరెడ్డి మాట్లాడుతూ ప్రజలు ఇప్పటికే కరోనా కాలంలో ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటూ, ఆదాయం కోల్పోయారు. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం పేదలపై భారం వేస్తోంది. ప్రజల సంక్షేమం కోసం విద్యుత్ ఛార్జీల పెంపును వెంటనే వెనక్కి తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామని అన్నారు. డాక్టర్ చిలక అనిల్ మాట్లాడుతూ సామాన్య ప్రజలు ఇప్పటికే పెరిగిన ధరలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. విద్యుత్ ఛార్జీలను ఇంధన సర్దుబాటు పేరుతో పెంచడం వారి ఆర్థిక భారం మరింత పెంచుతుంది. ప్రభుత్వం ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని, ఈ నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలి" అని అన్నారు. ఆయన విద్యుత్ ఛార్జీల పెంపు పేదలు, రైతులు, చిన్న వ్యాపారులు, మధ్యతరగతి ప్రజలపై తీవ్రమైన ప్రభావం చూపిస్తుందన్నారు. ఒంగోలు సిటీ కాంగ్రెస్ అధ్యక్షురాలు టీ నాగలక్ష్మి మాట్లాడుతూ, ప్రస్తుతం ఉన్న ఆర్థిక పరిస్థితుల్లో విద్యుత్ ఛార్జీలు పెరగడం అనేది ప్రభుత్వంపై ప్రజలు కోపంతో ఉన్న కారణం. ఈ నిర్ణయం వల్ల కుటుంబాలపై అదనపు ఆర్థిక భారం పడుతుంది. మధ్యతరగతి మరియు పేద కుటుంబాలు తల్లడిల్లే పరిస్థితి నెలకొంది. ప్రభుత్వం దీనిపై పున:సమీక్షించుకుని పెరిగిన ఛార్జీలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. ఒంగోలు నియోజకవర్గ సమన్వయకర్త బీఆర్ గౌస్ మాట్లాడుతూ విద్యుత్ ఛార్జీల పెంపు, ప్రభుత్వ బాధ్యతా రాహిత్యానికి చిహ్నం. ప్రజలు ఎప్పటికప్పుడు ఇబ్బందులు పడుతుండగా, మరింత భారం మోపడం ప్రభుత్వ తీరుకు తగదన్నారు. విద్యుత్ ఛార్జీల పెంపు వల్ల గ్రామీణ ప్రజలు, ముఖ్యంగా రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన చెప్పారు. సంతనూతలపాడు నియోజకవర్గ సమన్వయకర్త పలపర్తి విజేష్ రాజ్ మాట్లాడుతూ ఇలాంటి ఛార్జీల పెంపు రైతులపై తీవ్ర ప్రభావం చూపిస్తుంది. రైతులు ఆర్థికంగా కుంగిపోతున్న ఈ సమయంలో ప్రభుత్వం విద్యుత్ ఛార్జీలను పెంచడం అన్యాయం. రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం తమ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్సీ డిపార్ట్మెంట్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉద్దండి మల్లికార్జున్‌రావు, జిల్లా ఎన్టీయూసీ అధ్యక్షులు, జిల్లా ఐఎన్టీయూసీ అధ్యక్షులు ఉంగరాల శ్రీనివాసరావు, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు రిహానా భాను, తెలగపూడి బుజ్జి, బొడ్డు సతీష్, నారు తిరుమల నాయుడు, సుధీర్, ఎస్కే రసూల్, గిడియాన్, గొరంట్ల కోటేశ్వరరావు, ముల్లా జిలాని, నిశనం ఇమ్మానియేల్, మరియమ్మ, తదితరులు పాల్గొన్నారు.



# యర్రగొండ పాలెంలో కోర్టు ఏర్పాటు

నివసిస్తున్న గిరిజనులు ఈ విషయంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఒకప్పుడు కోర్టు భవనంగా ఉన్న ప్రస్తుత తహశీల్దార్ కార్యాలయం ఆనాటి కట్టడాలకు నిలువెత్తు సాక్ష్యంగా నిలిచి ఉంది. ఇప్పటికైనా కక్షదారుల కష్టాలను దృష్టిలో ఉంచుకొని యర్రగొండపాలెంలో కోర్టును ఏర్పాటు చేయాలని ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

## యర్రగొండపాలెంలో కోర్టు ఏర్పాటు చేయాలి
## మెడబలిమి చెన్నకేశవులు



యర్రగొండపాలెం యర్రగొండపాలెంలో కోర్టు లేని కారణంగా కక్షిదారులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. పుల్లలచెరువు మండలం మర్రివేముల నుంచి మార్కాపురం కోర్టుకు వెళ్లాలంటే సుమారు 80 కిమీ వెళ్లాల్సి వస్తోంది. దీంతో వారు ఒకరోజు ముందుగానే మార్కాపురం కోర్టుకు వెళ్లి పడిగాపులు కాస్తున్నారు. కోర్టులో పని చూసుకొని తిరిగి ఇంటికి వచ్చే సరికి రెండు రోజుల సమయం పడుతుంది. దీంతో చాలా ఇబ్బందులు పడుతున్నారు. అందుచేత యర్రగొండపాలెంలో కోర్టు ఏర్పాటు చేయడం ఎంతైనా అవసరం.

## ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు
## రాచీటి ప్రసాద్, బిఎస్పీ నాయకుడు



యర్రగొండపాలెం యర్రగొండపాలెంలో కోర్టు లేని కారణంగా యర్రగొండపాలెం, పుల్లలచెరువు, త్రిపురాంతకం మండలాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కోర్టు పనుల కోసం మార్కాపురం వెళ్లి రావాల్సి ఉండడంతో అటు సమయాన్ని, అటు డబ్బును అదనంగా ఖర్చు చేసుకోవాల్సి వస్తోంది. ఒక్కోసారి కోర్టు పని ఆలస్యం కావడంతో గిరిజన లోతట్టు ప్రాంతాలకు బస్సులు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

# పీడీఎస్ రైస్ బ్యాగుల పట్టివేత



మేరకు తాళ్లూరు మండలం తూర్పు గంగవరంకు చెందిన గుజ్జుల వెంకట సుబ్బారెడ్డి (డాక్టర్), బొద్దికూరపాడుకు చెందిన పులి సుబ్బారెడ్డిలు మండలంలో అక్రమంగా సేకరించిన పీడీఎస్ బియ్యంను బొద్దికూరపాడు గ్రామ శివారులలో ఉన్న పెట్రోల్ బంక్ సమీపంలో పీడీఎస్ బియ్యాన్ని లారీ లోడు చేయగా అనంతరం లారీ బయలుదేరి రాజంపల్లి వైపు వస్తుండగా చింతలపాలెంకు దగ్గరలో చెరువు దగ్గర అధికారులు పట్టుకున్నారు. పట్టుబడిన పీడీఎస్ రైస్ బ్యాగుల మొత్తం బరువు (18,400కిలోలు). కస్టడీ నిమిత్తం చీమకుర్తి ఎంఎల్ఎస్ పాయింట్‌కి అప్పగించారు. మధ్యవర్తి నామాను రూపొందించి అక్రమంగా రేషన్ బియ్యం సేకరించి రవాణాకు పాల్పడిన వ్యక్తుల పై తాళ్లూరు పోలీస్ స్టేషన్ నందు క్రిమినల్ కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. ఈ తనిఖీలలో విజిలెన్స్ సీఐ రాఘవరావు, ఎస్ఐ నాగేశ్వరరావు, దర్శి ఈడీటీ లక్ష్మి ప్రసన్న, విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ సిబ్బంది ఎల్గొన్నారు.

# ఉదయగిరి నియోజకవర్గంలో జిల్లా కలెక్టర్ ఆనంద్ పర్యటన



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, నవంబర్ 7)

కలిగిరి మండలం వెలగపాడు గ్రామంలో ఉపాధి హామీ పథకం కింద నిర్మిస్తున్న కాటిల్ షెడ్ (మినీ గోకులం) నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ ఆనంద్ పరిశీలించారు. వెలగపాడులో ఉపాధి హామీ పథకం కింద మంజూరైన నిమ్మ తోటల సాగును కలెక్టర్ పరిశీలించారు.

# ఘర్షణలో గాయపడ్డ నాయకులను పరామర్శించిన వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి




(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, నవంబర్ 7)

నెల్లూరు నగరంలోని వెంకటేశ్వరాపురం దగ్గర ఇరు వర్గాల ఘర్షణలో గాయపడిన 54వ డివిజన్ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ జహీర్, 54 డివిజన్ కార్పొరేటర్ భర్త తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ముజీర్‌ని పరామర్శించిన రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ డైరెక్టర్, టీడీపీ రాష్ట్ర నాయకులు వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి పరామర్శించి కుటుంబ సభ్యులను కలిసి వివరాలు తెలుసుకున్నారు. ముజర్, జహీర్ త్వరగా కోలుకుని సంపూర్ణ ఆరోగ్యంతో ఇంటికి రావాలని ఆయన ఆకాంక్షించారు.

# అర్హత ఉన్నవారు ఈకేవైసీ చేయించుకోవాలి

## జిల్లా జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాలకృష్ణ



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, నవంబర్ 7)

అర్హత ఉన్న వారు ఈకేవైసి చేయించుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాలకృష్ణ తెలిపారు. గురువారం పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన దీపం పథకంలో ఎలాంటి అపోహలకు తావు లేకుండా అర్హత గల ప్రతి ఒక్కరికి లబ్ధి చేరేలా చర్యలు చేపట్టిందని, రేషన్ కార్డ్, ఆధార్ కార్డు కలిగి ఉండి ఎల్పీజీ కనెక్షన్ ఉన్నవారు గ్యాస్ డెలివరీ బాయ్ వద్ద, లేదా గ్యాస్ కార్యాలయంలో ఈ కేవైసీ చేయించుకోవాలని,ఈకవైసీ చేయించుకున్న వారికి, గ్యాస్ కార్యాలయంలో లింక్ అయినా అకౌంట్లోనే,గ్యాస్ డబ్బులు వారి అకౌంట్లో జమ అవుతాయని, జాయింట్ కలెక్టర్ గోపాల కృష్ణ విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈకేవైసీ చేసినందుకు ఎటువంటి నగదు చెల్లించవలసిన అవసరం లేదని, అలా ఎవరైనా గ్యాస్ ఏజెన్సీలు వసూలు చేసిన యెడల వారిపై కఠిన చర్యలు తీసుకోబడును అని తెలిపారు. కార్యక్రమంలో మార్కాపురం సబ్ కలెక్టర్ వెంకట త్రివినాథ్, అధికారులు పాల్గొన్నారు.

# 11న ప్రభుత్వ బాలుర ఐటిఐ కళాశాలలో జాబ్‌మేళా

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 7)

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, జిల్లా ఉపాధి కార్యాలయం, సీడాప్ సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల 11వ తేదీన సోమవారం రోజున ప్రభుత్వ బాలుర ఐటిఐ కళాశాల ఒంగోలు యందు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి జే రవితేజ యాదవ్ తెలియజేశారు. ఈ జాబ్ మేళాకు జోయాలుకాస్ జ్యువెలరీ, ఎన్.ఎస్ ఇన్స్ట్రుమెంట్స్, కోల్గేట్ పామోలివ్ ,ఎస్బిఐ పేమెంట్స్, ఇన్‌స్టా కార్ట్ సర్వీసెస్ కంపెనీలు పాల్గొనుచున్నాయి. జిల్లాలోని 19 సం నుండి 30 సం మధ్య గల, ఇంటర్, డిగ్రీ, ఐటిఐ, డిప్లొమా పూర్తిచేసిన నిరుద్యోగ యువతీ , యువకులు ఇంటర్వ్యూకు పాన్ కార్డు ,ఆధార్ కార్డు , సరిఫికేట్స్ జిరాక్స్ కాపీలతో హాజరు కావాలని తెలిపారు. ఇంటర్వ్యూలో ఎంపిక కాబడిన అభ్యర్థులకు నెలకు జీతం 14,000 నుండి 25,000 వరకు ఇవ్వటం జరుగుతుందని తెలిపారు. మరిన్ని వివరములకు స్కిల్ హబ్ కోఆర్డినేటర్ ఈ విద్యాసాగర్ :7989244381నంబర్‌ను సంప్రదించగలరు.

# సోషల్ మీడియా పోస్టుకున్న విలువ మాదిగ రైతు ప్రాణానికి లేదా?

## మంత్రి కనుసన్నల్లో మాదిగ రైతు చింతల శ్రీను ఆత్మహత్య కేసు దర్యాప్తు
## బాధితుల్ని పరామర్శించేందుకు భయపడుతున్న రెవెన్యూ పోలీస్ అధికారులు
## ఇన్వెస్టిగేషన్ నుంచి చీరాల డిఎస్పీని తప్పించాలి
## దళిత నేత నీలం నాగేంద్రరావు



(షణ్ముఖ వెలుగు, బల్లికురవ, నవంబర్ 7)

రాష్ట్రంలో సోషల్ మీడియా పోస్టుకున్న విలువ మాదిగ రైతు ప్రాణానికి లేదని దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు నీలం నాగేంద్రరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం బల్లికురవ మండలం చిన్న జమ్మలమడక గ్రామానికి వచ్చిన నాగేంద్ర కొద్దిరోజుల క్రితం బలవన్మరణానికి పాల్పడ్డ మాదిగ రైతు చింతల శీను కుటుంబ సభ్యుల్ని పరామర్శించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ, చింతల శీను బలవన్మరణం కేసు విచారణ నుంచి చీరాల డిఎస్పి జగదీష్ నాయక్ ను తప్పించాలని డిమాండ్ చేశారు. డిఎస్పీ జగదీష్ నాయక్ చింతల శీను బలవన్మరణం కేసును విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ కనుసన్నల్లో దర్యాప్తు చేస్తున్నారని మండిపడ్డారు. సమస్యకు మూలమైన భూమి ఉన్న చిన్న జమ్మలమడకకు రాకుండా, బాధితులను విచారించకుండా డీఎస్పీ జగదీష్ నాయక్ దూర దూరంగా ఉంటున్నారన్నారు. రెవిన్యూ పోలీస్ అధికారులు మంత్రి గొట్టిపాటి రవికుమార్ కు భయపడి చింతల శీను కుటుంబాన్ని ఇంతవరకు పరామర్శించలేదన్నారు. బల్లికురవ తహసిల్దార్ కార్యాలయం నుండి కలెక్టరేట్కు రిపోర్ట్ పంపలేదన్నారు. టిడిపి నేతలకు భయపడి వీఆర్వో కూడా చింతల శీను ఇంటి వరకు వెళ్లేందుకు జంకుతున్నారన్నారు. ఆది నుండి చింతల శీను కుటుంబం వ్యవసాయ కుటుంబం అని, సుమారు 20 ఎకరాల భూమి ఈ కుటుంబానికి ఉందన్నారు. చింతల శీను కుటుంబం ఇతర ప్రాంతాలకు వలస వెళ్లిన నేపథ్యంలో సర్వే నెంబరు 756లో భూమి ఆక్రమణకు గురైందన్నారు. మన్నేపల్లి వెంకటేశ్వర్లు ముఠా చింతల శీను భూముల్ని తమ పేరిట అక్రమంగా ఆన్లైన్ చేయించుకున్నారన్నారు. రెవెన్యూ అధికారులు అండతో తలెత్తిన భూ సమస్యపై చింతల శ్రీను జెసి కోర్టులో న్యాయపోరాటం చేస్తున్నారన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చాక మన్నేపల్లి వెంకటేశ్వర్లు ముఠాతోపాటు పోలీసుల వేధింపులు పెరిగి చింతల శీను ఆత్మహత్యకు పాల్పడ్డాడన్నారు. రాజకీయ నాయకుల మీద అనుచిత వ్యాఖ్యలు చేసిన, సోషల్ మీడియాలో పోస్టులు పెట్టిన ప్రత్యర్థి పార్టీల కార్యకర్తల్ని అరెస్టు చేయటానికి అత్యున్నత ప్రాధాన్యత ఇస్తున్న కూటమి ప్రభుత్వంలో, మాదిగ రైతు ప్రాణానికి విలువ లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. మాదిగ రైతు చింతల శ్రీను బలవన్మరణానికి కారణమైన అగ్రకుల నిందితులను ఎప్పుడు అరెస్టు చేస్తారని ? అసలు అరెస్టు చేస్తారా లేదో చెప్పాలని నాగేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చింతల శీను కుటుంబాన్ని పరామర్శించిన వారిలో గిరిజన సంఘం రాష్ట్ర నాయకులు గంటా సుబ్బారావు, మాల మహానాడు ప్రధాన కార్యదర్శి కాకుమాను రవి, తదితరులు ఉన్నారు.

# మన్నెటికోటలో భూ సమస్యలపై రెవెన్యూ గ్రామ సభ

### 62 దరఖాస్తులు స్వీకరణ
### పంచాయతీ ప్రెసిడెంట్ పులివర్తి బసవయ్య నాయుడు
### తహసీల్దారు వి లావణ్య



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, నవంబర్ 7)

మండల పరిధిలోని మన్నేటికోట గ్రామంలో గ్రామ సర్పంచ్ పులివర్తి బసవయ్య నాయుడు ఆధ్వర్యంలో గురువారం రెవెన్యూ గ్రామసభ నిర్వహించడం జరిగింది. ఈ సభలో తహసిల్దార్ వి. లావణ్య మాట్లాడుతూ సర్వేలో ఆన్లైన్ భూమి విస్తీర్ణంలో తప్పులు ఉన్న, సర్వే నెంబర్లు ఆన్లైన్ లో నమోదు కాకపోయినా పాస్ బుక్ లో పాత లబ్ధిదారులు పేర్లు ఉండి కొత్త వాళ్ల పేర్లు నమోదు కాకపోయినా భూమికి సంబంధించిన సమస్యలు ఏమైనా ఉంటే ఈ సభలో అర్జీలు పెట్టుకోవచ్చని ఆమె తెలియజేశారు. తద్వారా సభలో 62 అర్జీలు స్వీకరించబడ్డాయి. ఈ కార్యక్రమంలో పంచాయతీ ప్రెసిడెంట్ పి. బసవయ్య నాయుడు , సెక్రటరీ భాస్కర్ వీఆర్వో బ్రహ్మయ్య, సచివాలయ సిబ్బంది, టిడిపి నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# మూడేళ్ల కాలపరిమితి సర్క్యులర్ రద్దు చేయాలి







(షణ్ముఖ వెలుగు, కంభం, నవంబర్ 7)

వెలుగు వీఓఎలకు ఉద్యోగ భద్రత కల్పించాలని, మూడు సంవత్సరాల కాలపరిమితి సర్క్యులర్ రద్దు చేయాలని, హెచ్ఆర్ పాలసీ అమలు చేయాలని, గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని, కోరుతూ కంభం మండల వెలుగు వివోఏలు వెలుగు కంభం మండల ఏపిఎంకి, కంభం మండల తహశీల్దార్ కార్యాలయపు అధికారికి, కంభం మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయపు సీనియర్ అసిస్టెంట్కి వినతి పత్రం అందజేసి తమ డిమాండ్లను ఉన్నతాధికారుల ద్వారా రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళి త్వరితగతిన పరిష్కారం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వెలుగు విఓఎల సంఘం (సిఐటియు అనుబంధం) కంభం మండల అధ్యక్ష, కార్యదర్శులు పెద్దిరెడ్డి శ్రీలక్ష్మి, దొంతా కాశీ రత్నం, విఓఏల సంఘం నాయకులు రహమత్, హసీనా , వేల్పుల విజయ, ఉయ్యాల వాడ రత్నమ్మ, తదితర వివోఏలు పాల్గొన్నారు.

# ఆచార్య ఎన్జి రంగాకు నివాళులర్పించిన ఎమ్మెల్యే దామచర్ల



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 7)

ఆచార్య ఎన్జీ రంగా 124వ జయంతి సందర్భంగా ఒంగోలు వ్యవసాయ మార్కెట్ కమిటీ వద్ద ఉన్న ఎన్జీ రంగా విగ్రహానికి ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ పూలమాల వేసి నివాళు లర్పించి ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఎన్ జి రంగ గారి ఆశీస్సులతో ముందుకు పోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టిఎన్టియుసి రాష్ట్ర ఉపాధ్యక్షులు గోగినేని రామారావు ఆళ్ల వెంకటేశ్వరరావు, చుండూరి రంగారావు, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ కామేపల్లి శ్రీనివాసరావు,తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి పోలవరం వెంకటరామయ్య, మండవ రంగారావు, శ్రీమన్నారాయణ, పావూరి వెంకటేశ్వర రెడ్డి, బండారు మదన్, ఎద్దు శశికాంత్ భూషణ్, వెంకట్, రైతు నాయకులు, అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సంఘ సభ్యుల వివరాల సేకరణకు ఎస్జీహెచ్ ప్రొఫైల్ యాప్ దోహదం

### మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ తేళ్ళ రవికుమార్



(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, నవంబర్ 7)

రాష్ట్రంలోని మెప్మా సంఘాల వివరాలు, సభ్యుల వివరాలను ఆన్లైన్లో ఖచ్చితమైన వివరాలు నమోదు చేసేందుకు మెప్మా రాష్ట్ర ఎండి తేజ్ భరత్ ఎస్జీహెచ్ ప్రొఫైల్ యాప్ రూపొందించడం జరిగిందని, గత 5సంవత్సరాల నుండి సంఘాల వివరాలు, సభ్యుల వివరాలు మార్పులు చేర్పులు చేపట్టుటకు ఆస్కారం లేకుండా ఉందని తద్వారా కొన్ని సంఘాలలో కొందరు సభ్యులు మరణించడం, వలస వెళ్ళడం, సభ్యుల మధ్య విభేదాల కారణంగా కొత్త సభ్యుల చేర్పుకు ఆస్కారం లేదన్నారు. తద్వారా కొందరు ప్రభుత్వ పథకాలను అందుకోవడంలో ఇబ్బందులకు గురవుతున్నారని, అందుచేత ఈ యాప్ ద్వారా ఖచ్చితమైన సమాచారం సేకరించేందుకు వీలవుతుందని అన్నారు. ఎం డి ఆదేశాల మేరకు ఈ నెల 8వ తేదీ నుండి 30వ తేదీ వరకు ప్రతి ఆర్పీ తన పరిధిలోని గ్రూపులో రోజుకు 2 గ్రూపులు వివరాలను ఈ యాప్లో పొందుపరచాలన్నారు. ఈ యాప్పై ఈపాటికే జిల్లా స్థాయిలో సిబ్బంది అందరికి శిక్షణ కూడా ఇవ్వడం జరిగిందన్నారు. క్షేత్ర స్థాయిలో యాప్ పనితీరు తెలుసుకొనేందుకు గురువారం పాతూరు లోని కొన్ని సంఘాల వివరాలను ఆర్పీలు సేకరిస్తున్న తీరును పరిశీలించడం జరిగిందని, ఈ యాప్లో పొంది పరిచే వివరాల ఆధారంగా ప్రభుత్వం వారికి పథకాల అమలుకు ఉపకరిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ ఆర్గనైజర్ ఎస్.రమణమ్మ, సి ఎల్ ఆర్పి దీప్తి, పట్టణ సమాఖ్య కార్యదర్శి రాధమ్మ, సిబ్బంది పుష్ప, హనీఫా, భాగ్యలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా ప్రారంభమైన మధు డాన్స్ అకాడమీ



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, నవంబర్ 7)

నెల్లూరు సిటీ పరిధిలోని మాగుంట లేఔట్, 19వ డివిజన్ లెక్చరర్స్ కాలనీలోని నెల్లూరు హబ్ ఎదురుగా మధు డాన్స్ అకాడమీ, నెల్లూరు రూరల్ టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి చేతులమీదుగా ప్రారంభమైనది. మధు డాన్స్ అకాడమీలో ప్రత్యేకంగా క్లాసికల్ డాన్స్ ,జుంబా డాన్స్, కరాటే, కీబోర్డ్, యోగ , మార్షల్ ఆర్ట్స్ వంటి ప్రత్యేక విద్యలకు శిక్షణ లభిస్తుందని వాళ్ల తెలిపారు. అదేవిధంగా అన్ని రకాల ప్రోగ్రామ్స్ మ్యారేజ్ ఈవెంట్స్ , స్కూల్ ప్రోగ్రామ్స్, సంగీత్, ప్రీ వెడ్డింగ్స్, బర్త్డే ఫంక్షన్స్ వంటి వివిధ ఫంక్షన్స్ను కూడా మేము నిర్వహిస్తామని వాళ్ళు తెలిపారు. మా ఈ డాన్స్ అకాడమీ లో అందరూ పాల్గొని మా డాన్స్ అకాడమీ ఇంకా ముందుకు తీసుకువెళ్లాలని మేము కోరుతున్నామని వాళ్ళు తెలిపారు. వారు మాట్లాడుతూ ఈనాడు మనం చూసుకుంటే ప్రతి ఒక్కరికి శరీరాలు శరీరంలోని వివిధ రకాల జబ్బులు బాగా విస్తరణంగా ఉన్నాయి. వాటికి ప్రధాన పరిష్కారంలో డాన్స్ ఒక కీలక భాగం వ్యవహరిస్తుంది. డాన్స్ అకాడమీలో డాన్స్ చేస్తూ శరీరంలోని వివిధ రకాల జబ్బులకు డాన్స్ ఒక ప్రధాన పరిష్కారమే వాళ్ళు తెలిపారు. ఈ సందర్భంలో డాన్స్ అకాడమీ ఓనర్ మధు మాట్లాడుతూ మా వద్ద నా శిక్షణ తీసుకున్న వారికి అన్ని రకాల బస్సులు కల్పిస్తామని, శిక్షణ ధర కూడా మనకు అనుకూలంగా ఉంటుందని అందరూ వచ్చి నేర్చుకునే విధంగా ఉంటుందని ఆయన తెలిపారు. బాంబే నుండి ప్రత్యేక డాన్స్ మాస్టర్ను మేము పిలిపించాము. డాన్స్ మాస్టర్ జుంబా డాన్స్, మార్షల్ ఆర్ట్స్లో నిపుణులు, అలాగే లేడీస్ కొరియోగ్రాఫర్స్ , డాన్సర్స్ మమత ఉన్నారని, మా ఈ డాన్స్ అకాడమీకు మీరు, మీ పిల్లలు అందరు విచ్చేసి మమ్మల్ని ఆశీర్వదిస్తారని మేం కోరుతున్నాము అని వాళ్ళు తెలిపారు. ఈ కార్యక్రమంలో మధు థాంక్స్ మాస్టర్ శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ మధు నాకు గత పది సంవత్సరాలుగా తెలుసన్నారు. మధుకు డ్యాన్స్లో ఉన్న పట్టుదల, ఆసక్తి ఎటువంటిదని నాకు ఆనాటి నుంచే తెలుసు నూతనంగా ప్రారంభించిన ఈ డాన్స్ అకాడమీ మరిన్ని అంచులు దాటి ఇంకా ముందుకు వెళ్లాలని మనస్ఫూర్తిగా కోరుతున్నాను వారికి నా నుండి ఎటువంటి సహాయం కావలసిన వెంటనే చేస్తానని ఆయనకు ఎన్నడూ నేను తోడుంటానని బ్యాంక్ మాస్టర్ శ్రీనివాసులు రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నెల్లూరు రూరల్ అధికారులు కోటంరెడ్డి బ్రదర్ రెడ్డి, కార్పొరేటర్లు, స్నేహితులు బంధుమిత్రులు అందరూ పాల్గొని కార్యక్రమాన్ని దిగ్విజయంగా పూర్తి చేశారు.




# నేర నియంత్రణకు ముమ్మరంగా నైట్ పెట్రోలింగ్ ప్రకాశం పోలీసులు







(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 7)

జిల్లాలో నేరాల నియంత్రణ, అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్టు వేయడమే లక్ష్యంగా ప్రకాశం జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ ఆదేశాల మేరకు జిల్లా పోలీసులు పటిష్ట చర్యలు చేపట్టారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో ఆయా పోలీస్ స్టేషన్ల పరిధిలో పోలీసు అధికారులు, సిబ్బంది ముఖ్యమైన జంక్షన్లు, ఆర్టీసీ బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, లాడ్జిల, ఇతర ప్రాంతాల్లో అనుమానిత వ్యక్తులను విచారిస్తూ ముమ్మరంగా గస్తీలు, పెట్రోలింగ్, నైట్ బీట్ చెకింగ్లు నిర్వహిస్తున్నారు. అర్ధరాత్రి వేళల్లో అనుమానాస్పందంగా సంచరిస్తున్న అపరిచితుల వ్యక్తులపై ప్రత్యేక నిఘా పెడుతున్నారు. జిల్లా వ్యాప్తంగా వాహనాల తనిఖీలు చేపట్టి గంజాయి, అక్రమ మద్యం, నాటు సారా, తదితరాల అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేసే విధంగా క్షుణ్ణంగా తనిఖీలు చేస్తున్నారు.

# మున్సిపాలిటీలో పనిచేస్తున్న మేస్త్రీలను కొనసాగించాలి

### నాలుగో రోజు నిరసన కార్యక్రమం



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్ఛార్జి, నవంబర్ 7)

మున్సిపాలిటీ లో పనిచేస్తున్న మేస్త్రీలను కొనసాగించాలని నాలుగో రోజు నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద మున్సిపాలిటీ పనిచేస్తున్న కార్మికులు మేస్తుల్ని విధుల్లో తీసుకోవాలని నాలుగో రోజు మోకాలు మీద నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉద్దేశించి యూనియన్ నగర కార్యదర్శి టీ విజయమ్మ మేస్తుల పై రాజకీయ కక్ష వేధింపులు ఆపాలని మేస్తులుగా కొనసాగించాలని ప్రభుత్వం జిల్లా అధికారులు చేసుకొని ఈ సమస్యను పరిష్కారం చేయాలని కోరారు యూనియన్ గౌరవ అధ్యక్షులు టి మహేష్ నాయకులు సిహెచ్ వెంకటేశ్వర్లు, అజయ్, మనోహర్, చందు, మధు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఈకెవైసి చేయించుకోవాలి

## జిల్లా జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్



**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, నవంబర్ 7)**

గ్యాస్ కనెక్షన్ గల ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఈకె వైసి (ఆధార్ అనుసంధానం) చేయించుకోవాలని జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్ అన్నారు. కేవైసీ చేయకపోతే దీపం – 2 పథకానికి అనర్హులు అవుతారనేది కేవలం అపోహ మాత్రమేనని ఆయన పేర్కొన్నారు. గురువారం దీపం – 2 పథకం గురించి జాయింట్ కలెక్టర్ ప్రత్యేక పాత్రికేయ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్యాస్ కనెక్షన్ గల వారు ఈ కె వై సి చేయకపోతే దీపం – 2 పథకానికి అనర్హులు అవుతారనేది అపోహ మాత్రమేనని, ఇందులో ఎటువంటి నిజం లేదన్నారు. అదేవిధంగా గతంలో దీపం – 1 పథకంలోని లబ్ధిదారులు, ఉజ్వల, సియస్ ఆర్, జనరల్ క్యాటగిరి అందరూ ప్రస్తుత పథకానికి అర్హులేనని, వారి అర్హతల మేరకు ఉచిత సిలిండర్ సదుపాయం పొందవచ్చునని తెలిపారు. అయితే జిల్లాలో ఉన్న గ్యాస్ కనెక్షన్ కలిగిన 8,41,784 మంది ఈకెవైసి తప్పినిసరిగా చేయించుకోవాలన్నారు. ఇందుకు ఆయా గ్యాస్ ఏజెన్సీ డెలివరీ బాయ్స్ వద్ద ఉన్న మొబైల్ ద్వారా చేయించుకోవచ్చన్నారు. ఇప్పటివరకు జిల్లాలో ఉచిత సిలిండర్‌కు 99, 837 మంది బుకింగ్ చేసుకున్నారని, ఇందులో 59,937 మందికి సిలిండర్ డెలివరీ చేసి, సబ్సిడీ మొత్తంను వారి అకౌంట్లలో జమ చేయడం జరిగిందన్నారు. వారి మొబైల్ కు సబ్సిడీ మొత్తం జమ అయినట్టుగా మెసేజ్ కూడా వస్తుందన్నారు. దీపం – 2 పథకం గురించి ప్రజల అనుమానాలు నివృత్తి చేసేందుకు 1967 కాల్ సెంటర్ కూడా ఏర్పాటు చేశామన్నారు. అదే సమయంలో స్థానిక సచివాలయాల ద్వారా నేరుగా వారి సమస్యల గురించి దరఖాస్తు చేసుకోవచ్చునన్నారు. అటువంటి సమస్యలను ప్రత్యేక నెట్వర్క్ ద్వారా వెంటనే పరిష్కరిస్తామన్నారు. దీపం – 2 పథకం క్రింద సబ్సిడీ మొత్తం పొందేందుకు గ్యాస్ బుక్ చేసుకోవడానికి వచ్చే సంవత్సరం మార్చి వరకు గడువుందని, ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి వెంకట రమణ ఉన్నారు.

# నిరసనల పై ప్రభుత్వ నిర్బంధం తగదు

## ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు కె ప్రసన్న కుమార్

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 7)**



విద్యారంగంలో నెలకొన్న సమస్యలు పరిష్కారం చేయాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్రవ్యాప్తంగా నవంబర్6 తేదీన చేపట్టిన కలెక్టరేట్ కార్యాలయాల ఆందోళనలపై ప్రభుత్వం పోలీసులచే దమనకాండ విధించిందని స్థానిక ఒంగోలు ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో నిర్వహించిన పత్రిక విలేకరుల సమావేశంలో సంఘం రాష్ట్ర అధ్యక్షులు కె.ప్రసన్న కుమార్ మండిపడ్డారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ పార్వతిపురం కలక్టరేట్ వద్ద శాంతియుతంగా ఆందోళన నిర్వహిస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు, విద్యార్థులపై పోలీసులు పిడిగుద్దులు గుద్దుతూ గాయపరిచారని వాపోయారు. 7మందిపై అక్రమ కేసులు బనాయించారని అన్నారు. అనంతపురం కలెక్టరేట్ కార్యాలయం వద్ద ఆందోళన చేస్తున్న 20 మంది విద్యార్థులను పోలీసులు అక్రమంగా అరెస్టు చేసి 41 (ఏ) నోటీసులు ఇచ్చారన్నారు. పల్నాడు కలెక్టరేట్ కార్యాలయం విద్యార్థి సంఘాలు నాయకులపై 2 వ పట్టణ సిఐ పి.రామకృష్ణ అనుచిత వ్యాఖ్యలు చేశారు. ఉద్యమాలను అవమానించేలా వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. విద్యార్థులను భయభ్రాంతులకు గురిచేశారు. రాజమండ్రి సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద విద్యార్థులతో మాట్లాడేందుకు కూడ మైక్ అనుమతిని నిరాకరించారు. ప్రశ్నించే వారిపై నిర్బంధం తగదని అన్నారు. ఇలాంటి వైఖరిని విడనాడాలని తెలిపారు. జిల్లా కార్యదర్శి సీహెచ్. వినోద్ మాట్లాడుతూ గత వారం రోజుల పోరాట ఫలితంగా ఎట్టకేలకు ప్రభుత్వం పెండింగ్ బకాయిలను యాజమాన్యం ఖాతాల్లోకి చెల్లిస్తామని క్యాబినెట్ ప్రకటించింది. కానీ ఎప్పుడు జమ చేస్తారనే స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉంది. ఇప్పటికే విద్యార్థులు కళాశాలకు ఫీజులు చెల్లించి ఉంటే వాటిని విద్యార్థికి అందించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. లేని పక్షంలో మరో దఫా ఉద్యమానికి పిలుపునిస్తామన్నారు. సమావేశంలో జిల్లా అధ్యక్షులు కే విజయ్, ఒంగోలు నగర కార్యదర్శి బండి వీరస్వామి జిల్లా ఉపాధ్యక్షులు జి దేవరాజ్ పాల్గొన్నారు.

# 68వ రాష్ట్రస్థాయి ఎస్‌జిఎఫ్ పోటీలకు ఎంపిక



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 7)**

68వ రాష్ట్రస్థాయి ఎస్ జి ఎఫ్ పోటీలకు వెళ్లి అండర్ 14 బాలురు, బాలికలు గురువారం టోర్నమెంట్ , సెలక్షన్స్ నిర్వహించడం జరిగింది. వీరికి రాష్ట్ర స్థాయి పోటీలు నవంబర్ 9 నుంచి 11వ తేదీ వరకు గవర్నమెంట్ హై స్కూల్ పిట్టల వారి పాలెం బాపట్ల జిల్లాలో జరుగుతుందన్నారు. వీరిలో జిల్లా మారుమూల ప్రాంతం నుంచి 250 మంది వరకు బాల, బాలికలు పాల్గొన్నారు. వీరిలో 12 మంది బాలురు, 12 మంది బాలికలను ఎంపిక చేశారు. నిర్వహించినటువంటి జిల్లా స్థాయి కబడ్డీ ఎంపికలలో జిల్లా జట్టుకు ఎంపికైన క్రీడాకారులకు కబడ్డీ క్రీడకు అవసరమైన మ్యాచ్ షూస్‌ను అమ్మనిగుడిపాడులో గాయం ఉపాధ్యాయునిగా పనిచేసిన చంద్ర సార్ స్టూడెంట్లు వేగినాటి అల్లూరి సాఫ్ట్వేర్, సడినేని ప్రకాష్ సాఫ్ట్వేర్ అమ్మని గుడిపాడు విద్యార్థులు సార్ దగ్గర చదువుకున్న కృతజ్ఞతల్లో భాగంగా ప్రకాశం జిల్లా బాయ్స్ అండ్ గర్ల్స్ టీంలకు రూ.24 వేల విలువైన మ్యాచ్‌కిట్‌ను బహుకరించారు. వారిని ప్రకాశం జిల్లా వేదం ఉపాధ్యాయులు, ప్రకాశం జిల్లా స్కూల్ గేమ్స్ ప్రధాన కార్యదర్శి హాజీరా బేగం ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే ఈ కార్యక్రమానికి విచ్చేసిన డీఆర్‌ఆర్ఎం మున్సిపల్ హై స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# 50 ఏళ్లు దాటిన మహిళలకు చదువు చెప్పి అక్షరాస్యత పెంచాలి

## వెలుగు ఏపీఎం కోటేశ్వరరావు




**(షణ్ముఖ వెలుగు, మర్రిపూడి, నవంబర్ 7)**

మహిళలకు చదువు చెప్పి అక్షరాస్యత పెంచాలనే ఉద్దేశముతో స్వచ్ఛంద వాలంటీర్ టీచర్లుకు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని ఏపీఎం.ఎల్ కోటేశ్వరరావు తెలిపారు. గురువారం మండల కేంద్రమైన మరిపూడి వెలుగు కార్యాలయంలో జరిగిన కార్యక్రమానికి ఏపిఎం అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న అడల్ట్ ఎడ్యుకేషన్ పర్యవేక్షకులు గాయం వేంకటరామిరెడ్డి మాట్లాడుతూ తొలి విడతలో 6 గ్రామాలు గుండ్ల సముద్రం, రేగలగడ్డ, సన్నమూరు, జువ్విగుంట, రావేళ్లవారిపాలెం ఎంపికచేయడం జరిగిందన్నారు. ఈ గ్రామల్లో చదవడం రాయడం రాని వారిని 10 మంది ని గ్రూపుగా చేసి వాళ్ళకి ఒక 10వ తరగతికి పైన చదివిన స్వచ్ఛంద వాలంటీర్ ని ఏర్పాటు చేసి మార్చి 2025 వరకు గ్రామీణ మహిళకు చదువు చెప్పించడం జరుగుతుందని తెలియచేసారు. ఈ శిక్షణ లో మహిళలకు బ్యాంకు లో జరిగే లావా దేవిలపైఅవగహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. మండల విద్యాశాఖ అధికారి రంగయ్య మాట్లాడుతూ కేంద్ర పభుత్వం చాలా మంచి కార్యక్రమం ఏర్పాటు చేసిందని అన్నారు. ఈ కార్యక్రమంలో వాలంటీర్ టీచర్ చాలా మంచి పాత్ర పోషించి గ్రామీణ మహిళలకు విద్యను అందించాలని ఎంఈఓ కోరారు,మండలంలో ఈకార్యక్రమం విజయవంతం అయ్యేవిధంగా మానిటరింగ్ చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీసీలు హెజ్రా, కళ్యాణి, రామయ్య వివోఏలు, వాలంటీర్ టీచర్లు, తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ సర్పంచ్ కూనం అనిల్‌రెడ్డికి నివాళులు




**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, నవంబర్ 7)**

మండల పరిధిలోని బద్దిపూడి గ్రామానికి చెందిన వైసిపి పార్టీ సీనియర్ నాయకుడు సర్పంచ్ కూనం అనిల్‌రెడ్డి మృతి వైసిపి పార్టీకి తీరని లోటు అని కందుకూరు నియోజకవర్గం వైసీపీ పార్టీ సమన్వయకర్త బుర్ర మధుసూదన్ యాదవ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ అధికారంలో ఉన్న లేకపోయినా పార్టీపట్ల ఎంతో క్రమశిక్షణతో పార్టీ బలోపేతానికి పార్టీ విజయానికి అనిల్ రెడ్డి చేసిన సేవలు మరిచిపోలేనివని బుర్రా అన్నారు. ఆయన మృతి చెందిన విషయం తెలిసిన తరువాత పార్టీ కేడర్ శోకసముద్రంలో మునిగిపోయారు. అంతేగాక అనిల్ కుటుంబానికి పార్టీ తరపున ఎల్లప్పుడూ సహాయ, సహకారాలు పుష్కలంగా ఉంటాయని గ్రామస్తుల సమక్షంలో అన్నారు. అనంతరం సర్పంచ్ చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో బుర్ర మధుసూదన్‌తో పాటు కావలి మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి, పోతుల రామారావు, మాజీ కలెక్టర్ విజయ్ కుమార్, ఉలవపాడు మండల వైసీపీ పార్టీ మండల అధ్యక్షుడు ఎన్.పోతురాజు, మండల జేసీఎస్ కన్వీనర్ వి. ధనకోటి, చాగల్లు పంచాయతీ ప్రెసిడెంట్ నాళం.చంద్రశేఖర్, రాష్ట్ర ఎస్సీ సెల్ వి. చంద్రశేఖర్, వైసిపి నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# టీడీపీ కూటమి ప్రభుత్వంలో రైతులకు మంచి రోజులు

వైపీపీ ప్రభుత్వం ఆపేసిన అన్ని పథకాలు తిరిగి ప్రారంభమవుతున్నాయి
మంత్రిగా వ్యవసాయశాఖను మూతేసిన కాకాణి గోవర్ధన్‌రెడ్డికి
రైతుల గురించి మాట్లాడే అర్హత ఎక్కడిది
పొదలకూరులోని నిమ్మకాయల యార్డులో నిర్వహించిన
ఉద్యాన రైతుల శిక్షణలో సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి
రైతులకు సబ్సిడీ పై స్ప్రేయర్లు, పవర్ టిల్లర్లు, కట్టర్లు
పంపిణీ చేసిన ఎమ్మెల్యే సోమిరెడ్డి







**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, నవంబర్ 7)**

టీడీపీ కూటమి ప్రభుత్వంలో రైతులకు మంచి రోజులు వచ్చాయని సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అన్నారు. రాయలసీమ ప్రాంతంలో ఉద్యాన పంటల ద్వారా రైతులు మంచి ఫలితాలు సాధిస్తున్నారన్నారు. మన ప్రాంతంలో సంప్రదాయ పంటల ద్వారా నాలుగైదు ఎకరాల్లో పొందిన ఆదాయాన్ని అక్కడ ఒక్క ఎకరాలోనే పొందుతున్నారన్నారు. 2014–19 మధ్య కాలంలో ఉద్యాన పంటలను ప్రోత్సహిస్తూ భారీగా సబ్సిడీలిచ్చామన్నారు. వైసీపీ అధికారంలోకి రాగానే అన్ని పథకాలను నిలిపేసిందన్నారు. మైక్రో ఇరిగేషన్, మెకనైజేషన్, మైక్రో న్యూట్రిషిన్స్ తదితర అన్ని స్కీములను మూలనపెట్టేసిందన్నారు. 2014–19 వరకు జిల్లాలో ఉద్యాన పంటలకు రూ.44 కోట్లు ఖర్చుపెడితే, వైసీపీ హయాంలో 21 కోట్లు మాత్రమే ఖర్చు పెట్టారన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా కేటాయింపులు పెంచాల్సింది పోయి పూర్తిగా కోత పెట్టేశారు. ఇప్పుడు రైతులకు మళ్లీ రోజులొచ్చాయి...అన్ని పథకాలు ఒక్కొక్కటిగా అందబోతున్నాయని ఎమ్మెల్యే సోమిరెడ్డి తెలిపారు.

# దామచర్ల జనార్ధన్‌రావుకు కళామిత్రమండలి ఆహ్వానం

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 7)**



ఈ నెల 24 వ తేదీ న ఆదివారం ఉదయం 10 గంటలకు ఒంగోలు లోని యన్.టి.ఆర్.కళాక్షేత్రంలో జరిగే కళామిత్రమండలి (తెలుగు లోగిలి) 18 వ వార్షికోత్సవ వేడుకలు, జాతీయ స్థాయి పురస్కారాల ప్రదానోత్సవ సభకు ముఖ్య అతిధిగా పాల్గొనవల్సిందిగా స్థానిక ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్‌రావును కలిసి కళామిత్రమండలి జాతీయ అధ్యక్షులు డాక్టర్ నూనె అంకమ్మరావు, నరసం రాష్ట్ర గౌరవాధ్యక్షురాలు, కళామిత్రమండలి అవార్డ్స్ కమిటీ చైర్ పర్సన్ తేళ్ళ అరుణలు కోరారు. తెలుగు భాష మీద అభిమానంతో కార్యక్రమాలను నిర్వహిస్తున్న నిర్వాహకులను ఎమ్మెల్యే ఈ సందర్భంగా అభినందించారు.

# హలో మాదిగ చలో ఒంగోలు వాల్ పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మార్పీఎస్ నాయకులు






**(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, నవంబర్ 7)**

ఈ నెల 11వ తేదీన మందకృష్ణ మాదిగ ఉమ్మడి ప్రకాశం జిల్లా మాదిగల సమ్మేళన ఆత్మీయ సభకు వస్తున్న సందర్భంగా కార్యక్రమాన్ని విజయవంతం చేయడం కోసం కనిగిరి నియోజకవర్గం సిఎస్‌పురం మండల మాదిగ ఆత్మీయ సమ్మేళన ఆత్మీయ సభ వాల్ పోస్టర్స్‌ను మండల అధ్యక్షులు బలభద్ర శీను మాదిగ నేదులపల్లి బెంజిమెన్ మాదిగ ఆధ్వర్యంలో విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అధ్యక్షులుగా కనిగిరి నియోజకవర్గ ఎంఆర్పిఎస్ ఇంచార్జ్ రావినూతల కోటయ్య మాదిగ , జేపీ రాజ్ మాదిగ పాల్గొని వాల్ పోస్టర్స్‌ను సిఎస్ కాలనీ నల్లమడగల, ఉప్పలపాడు, అరివేముల, పెద్ద చెరువులపల్లి ఏకనాపురం ముల్లపాడు పలు గ్రామాల్లో వాల్ పోస్టర్స్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి సురుపోవు గురవయ్య, సూరి సూరిబాబు, అజయ్, బక్క దేవరాజ్, లక్కీ పోగు రవితేజ, బక్క జోసఫ్, మామిడి విజయ్, సంగటి ప్రసాద్, భాస్కరరావు, అంగల్లుర్తి ఇమ్మానియేల్, దయన్న, సంగటి అబ్రహం, వై యాకోబ్, సుధాకర్, కార్యకర్తలు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# చెత్తకుప్పగా కంభం పట్టించుకోని అధికారులు



**(షణ్ముఖ వెలుగు, కంభం, నవంబర్ 7)**

కందులాపురం గ్రామ పంచాయతీ పరిధిలోని కందులాపురం రోడ్డు అంటే గంతలో పరిశుభ్రతకి మారుపేరుగా ఉండేది. కానీ ఇప్పుడు కేవలం ఒక కిలోమీటరు పరిధిలోనే మూడు డంపింగులు, 50కుక్కలు 20 పందులతో అసలు పంచాయతీ వ్యవస్థ ఉందా అనే అనుమానం వ్యక్తం చేస్తున్నారు ప్రజలు. ఎక్కడ పడితే అక్క చెత్త,చెదారాలతో ఇటుచూసిన కుక్కల బెడద పందుల బెడద, పందులు పెంపకం చేసుకొనే వాళ్ళు యథేచ్ఛగా అరఫత్ నగర్ లోని మస్జిద్ దగ్గర వదిలి వెళ్లారని , ఎప్పుడు చిన్నపిల్లలు ఎక్కువగా తిరుగుతుంటారని, పిల్లలపై పందులు దాడి చేసున్నాయని, మసీద్ ప్రాంగణంలో కావాలనే పందులు వదులుతున్నా సంబంధిత అధికారులు పట్టించుకోరని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేసున్నారు.

# మార్కాపురంలో ఆక్రమణల తొలగింపు రోడ్డెక్కిన వ్యాపారస్తులు








(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, నవంబర్ 7)

మార్కాపురంలో ప్రధాన రహదారులపై ఉన్న ఆక్రమణ తొలగింపు ప్రక్రియ గురువారం ప్రారంభమైంది. సైడ్ కాలువలు దాటి రహదారిపైకి వచ్చిన కట్టడాలను తొలగించాలంటూ 15రోజుల క్రితం మున్సిపల్ అధికారులు 650 మంది పట్టణ వాసులకు నోటీసులు జారీ చేశారు. అయినా ఎవరు పట్టించుకోలేదని మున్సిపల్ కమిషనర్ నారాయణరావు అన్నారు. ఈ నేపథ్యంలో గురువారం నుంచి మార్కాపురం కాలేజీ రోడ్డు నుంచి మూడు బుల్డోజర్లతో ఈ తొలగింపు ప్రక్రియ ప్రారంభించారు. మున్సిపల్ అధికారులు పోలీసుల సంయుక్త ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమంలో పోలీసులు భారీగా మోహరించారు. ఆర్టీసీ డిపో నుంచి పూల సుబ్బయ్య కాలనీ , కంభం బస్టాండ్ నుంచి శ్రీనివాస హాల్ వరకు అక్రమ కట్టడాలను మున్సిపల్ అధికారులు మరియు పోలీస్ సిబ్బంది పర్యవేక్షణలో అక్రమ కట్టడాలను జెసిబిల సహాయంతో తొలగించారు.

**అక్రమ కట్టడాల తొలగింపు.. ఉద్రిక్తత**

మార్కాపురంలో పట్టణంలో ఉద్రిక్తత మొదలైంది. ప్రధాన రహదారులపై ఉన్న ఆక్రమణల తొలగింపు ప్రక్రియలో పోలీసులకు, వ్యాపారాల మధ్య వాగ్వాదం జరిగింది. దీనిపై మున్సిపల్ కమిషనర్ నారాయణరావు మాట్లాడుతూ.ఆక్రమణ దారులకు 15 రోజులు ముందుగానే నోటీసులు జారీ చేశామన్నారు. ఎవరు స్పందించలేదు. భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని పట్టణ ప్రజల కోసమే అక్రమణలు తొలగింపులు చేపడుతున్నామని అన్నారు. మార్కాపురం పెద్ద పట్టణం కావడంతో జనాభా, వాహనాలు అధిక సంఖ్యలో పెరుగుతున్న కొలది రవాణకు ట్రాఫిక్ ఇ ప్రజలు నిత్యం ఇబ్బందులు ఎదుర్కొంటున్న దృష్ట్యా ఈ అక్రమ కట్టడాలను తొలగించుటకు ప్రభుత్వం ఆదేశాలతో తొలగించడం జరుగుతుందని అన్నారు.

**మార్కాపురంలో రోడ్డెక్కిన షాపింగ్ మాల్ ఉద్యోగులు**

అక్రమ కట్టడాల తొలగింపు నేపథ్యంలో.. కాలేజీ రోడ్‌లోని ఓ షాపింగ్ మాల్‌లో పనిచేసే 250 మంది ఉద్యోగులు రోడ్డెక్కారు. మహిళలు రోడ్డు పై బైఠాయించి ఆందోళన చేపట్టారు. ఎన్నో రోజులుగా అక్కడే పని చేసుకుంటున్నామని, తమ బ్రతుకులపై దెబ్బ కొట్టడం ఎంతవరకు సమంజసమని అధికారులను ప్రశ్నించారు. ఘటనా స్థలానికి చేరుకొని పోలీసులు సర్ది చెప్పే ప్రయత్నం చేశారు. కొన్ని కాంప్లెక్సులు, ఒక ప్రైవేటు హాస్పిటల్ అక్రమాలను మాత్రం తొలగించలేదంటూ కొంతమంది వ్యాపారస్తులు మండిపడ్డారు. కేవలం వైసీపీ వారికి సంబంధించిన కాంప్లెక్స్ కూల్చి టీడీపీ వారికి సంబంధించిన కాంప్లెక్స్‌ను కూల్చలేదని ఆరోపించారు. వారికో న్యాయం, తమకో న్యాయమా అంటూ కొందరు మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, పోలీసు అధికారులు పాల్గొన్నారు.

## శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి సేవలో ఆకుపాటి

### వేద ఆశీర్వచనం, తీర్థ ప్రసాదాలు అందజేసిన ఆలయ కమిటీ నిర్వాహకులు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 7)

శ్రీశైల భ్రమరాంబిక మల్లికార్జున స్వామి వారిని గురువారం ప్రత్యేక దర్శనం ద్వారా ప్రముఖ రియల్టర్ ఆకుపాటి రమణయ్య ఆయన తనయుడు ఎంపీటీసీల సంఘం ప్రకాశం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఆకుపాటి వెంకటేష్ స్వామి వారి సన్నిధిలో పాల్గొన్ని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదుపరి స్వామివారి శేష వస్త్రాలతో సన్మానించి ఆశీర్వదించి తీర్థప్రసాదాలు ఆలయ నిర్వాహకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆకుపాటి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## మాలకొండ దేవస్థాన చైర్మన్ పదవిని బీసీలకు కేటాయించాలి

### కరేడు మాజీ ఎంపీటీసీ సభ్యులు మిరియం శ్రీనివాసులు



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, నవంబర్ 7)

మాలకొండ దేవస్థాన చైర్మన్ పదవిని బీసీలకు కేటాయించాలని అలాగే మార్కెట్ యార్డ్ చైర్మన్ పదవిని ఎస్సీలకు కేటాయించాలని కరేడు మాజీ ఎంపీటీసీ సభ్యులు మిరియం శ్రీనివాసులు కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుకి ఒక ప్రకటన ద్వారా విజ్ఞప్తి చేశారు. నూటికి 50% పైగా ఉన్నటువంటి బీసీలకు కందుకూర్ నియోజకవర్గ స్థాయిలో ప్రముఖ పుణ్యక్షేత్రమైనటువంటి మాలకొండ దేవస్థాన చైర్మన్ పదవిని ఇవ్వటం న్యాయబద్ధంగా ఉంటుందని అలాగే ఇంతవరకు మార్కెట్ యార్డ్ చైర్మన్ పదవిని ఎస్సీలకు కేటాయించకుండా ఉన్నందుకు నేడు ఎమ్మెల్యే సామాజిక న్యాయం ప్రకారం మాలకొండ దేవస్థాన చైర్మన్గా బీసీలకు మార్కెట్ యార్డ్ చైర్మన్గా ఎస్సీలకు కేటాయిస్తే నియోజకవర్గ ప్రజలందరూ హర్షిస్తారని శ్రీనివాసులు ఎమ్మెల్యే గారికి విజ్ఞప్తి చేశారు ప్రత్యేకంగా ముఖ్యమంత్రిగా దృష్టికి పై సామాజిక వర్గాల వారికి న్యాయం జరుగుతుందని సంపూర్ణమైనటువంటి నియోజకవర్గ స్థాయిలో బీసీ జనాభా, ఎస్సీ జనాభాల గురించి ముఖ్యమంత్రికి వివరించి బీసీలకు ఎస్సీలకు న్యాయం చేకూరే విధంగా చర్యలు తీసుకోవాలని శ్రీనివాసులు విజ్ఞప్తి చేశారు నియోజకవర్గ స్థాయిలో ఓసి ఎమ్మెల్యే స్థానంలో ఉండగా 50% గా ఉన్నటువంటి బీసీలకు మాలకొండ దేవస్థాన చైర్మన్గా కేటాయించడం అలాగే ఎస్సీలకు మార్కెట్ యార్డ్ కేటాయించడం న్యాయమని శ్రీనివాసులు తెలిపారు.

## రాష్ట్రస్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు కరేడు విద్యార్థులు ఎంపిక



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, నవంబర్ 7)

మండల పరిధిలోని కరేడు పాతాళం వెంకటసుబ్బయ్య శ్రేష్టి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన నలుగురు విద్యార్థులు రాష్ట్రస్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపికైనట్లు గురువారం పాఠశాల ఇంఛార్జి ప్రధానోపాధ్యాయులు దొంతు నరసింహారావు తెలిపారు. గత నెలలో సింగరాయకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరిగిన అండర్ 19 స్కూల్ గేమ్స్ బాల్ బ్యాడ్మింటన్ ఉమ్మడి ప్రకాశం జిల్లా బాల,బాలికల జిల్లా జట్ల ఎంపిక పోటీల్లో పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న దొడ్ల యోషితా రెడ్డి , కంబోతు గాయత్రి ఎనిమిదో తరగతి చదువుతున్న కసుకుర్తి నిహాల్ ,గద్దె హృదయ సందేష్ ప్రతిభ చూపి జిల్లా జట్టుకు ఎంపికైనట్లు పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ ఓగుబోయిన శ్రీనివాసులు తెలియజేశారు. వీరు ఈ నెల 9వ తేదీ నుండి ఏలూరులో జరుగు రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారు ఎంపికైన విద్యార్థులను గురువారం పాఠశాలలో జరిగిన అభినందన కార్యక్రమంలో పాఠశాల పేరెంట్స్ కమిటీ చైర్మన్ కోటంగారి బాలేశ్వరరావు, స్టాఫ్ సెక్రటరీ కాటబత్తిన కృష్ణ , పాఠశాల ఉపాధ్యాయ ఉపాధ్యాయేతర సిబ్బంది, గ్రామస్తులు అభినందించారు.

## వైసీపీ నాయకులు హత్యా రాజకీయాలకు స్వస్తి పలకలి యాగంటి మల్లికార్జునరావు



(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, నవంబర్ 7)

దుర్గి మండలం శ్యామరాజుపురం గ్రామంలో వైసిపి నాయకుల చేతులలో గాయపడిన బీసీ సామాజిక వర్గానికి చెందిన గోకుల గౌరి యాదవ్‌ని వారి కుటుంబ సభ్యులను మాచర్ల మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ యాగంటి మల్లికార్జున రావు పరామర్శించారు. రెండు రోజుల క్రితం జమ్మలమడక గ్రామానికి చెందిన వైసిపి నాయకులు, శ్యామరాజుపురం గ్రామానికి చెందిన వైసిపి నాయకులు ముందు ప్లాన్ ప్రకారం తెలుగుదేశం పార్టీ నాయకుడు హత్యకు ప్లాన్ చేశారని వెల్లడించారు.వైసీపీ నాయకులు వైసిపి ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు చేసిన హత్యలు, దౌర్జన్యాలు,దాడులు, భూ దందాలు, అక్రమాలు,మా ప్రభుత్వం లో కొనసాగిస్తామంటే మా కార్యకర్తలు, ఎన్డీఏ నాయకులు, మా ఎన్డీఏ ప్రభుత్వం తిరిగి వడ్డీతో సహా చెల్లిస్తామని వెల్లడించారు.మాచర్ల నియోజకవర్గం లోని గ్రామాల అభివృద్ధికి, గ్రామాల్లో ప్రశాంత వాతావరణంకి మా ప్రభుత్వం, మా ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానంద రెడ్డి కృషి చేస్తున్నారని వైసీపీ నాయకులు హత్య రాజకీయాలకు స్వస్తి పలికి మా ప్రభుత్వం చేస్తున్న సంక్షేమానికి మా ఎమ్మెల్యే చేస్తున్న అభివృద్ధికి అందరూ సహకరించాలని వెల్లడించారు. మా ఎన్డీఏ కార్యకర్తలకు ఏ ఒక్క వైసీపీ పార్టీ నాయకుడు హాని చేసిన వదిలిపెట్టబోమని మాచర్ల మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ యాగంటి మల్లికార్జున రావు హెచ్చరించారు.పోలీసు వారు కూడా నిక్షపాతంగా వ్యవహరించి ముద్దాయిలని అరెస్ట్ చేసి హత్య యత్నం కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరచాలని యాగంటి డిమాండ్ చేశారు.

## నవజాత శిశువును రక్షించుకుందాం భవిష్యత్తును కాపాడుకుందాం

(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, నవంబర్ 7)

శిశు సంరక్షణ దినోత్సవం ను పురస్కరించుకొని గురువారం వైద్య ఆరోగ్యశాఖ సహకారంతో కనిగిరి మండల న్యాయసేవాధికార సంస్థ,గుడ్ హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కనిగిరి పట్టణంలోని ప్రభుత్వ వైద్య విధాన పరిషత్ వైద్యాశాల నందు "నవజాత శిశువును రక్షించుకుందాం భవిష్యత్తును కాపాడుకుందాం" అనే నినాదంతో కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా హాజరైన కనిగిరి మున్సిపాలిటీ చైర్మన్ మాట్లాడుతూ నూతన శిశువును ఈ ప్రపంచంలోకి ఆహ్వానించటం ఒక అపూర్వమైన మధురానుభవమని అన్నారు. ఆరోగ్యంగా ఉన్న తల్లి సంరక్షణలో పిల్లల ఆరోగ్యం మెరుగ్గా ఉంటుందని శిశు రక్షణలో మాతృ సంరక్షణ ఒక భాగమని తల్లీ బిడ్డ ఆరోగ్యంగా ఉండాలంటే కచ్చితంగా కొన్ని జాగ్రత్తలు పాటించాలని అన్నారు.వైద్యశాల సూపర్డెంట్ డాక్టర్ సుబ్బయ్య మాట్లాడుతూ శిశువుల సంరక్షణ తల్లిదండ్రుల బాధ్యతని వారు భవిష్యత్ లో ఆరోగ్యాంగా ఉండాలంటే షెడ్యూల్ ప్రకారం టీకాలు వేయించాలని తగిన పోషకాహారం అందించాలని కనీసం ఆరునెలలు తల్లిపాలు ఇవ్వాలని మంచి వాతావరణంలో పిల్లలను పెంచాలని అవగాహన కలిగించారు.ఆరోగ్యం ప్రధానంగా పరిసరాల పరిశుభ్రతపై ఆధారపడి వుంటుందని మనం తినే ఆహారం, తాగేనీరు, పీల్చే గాలి కూడా ప్రభావితం చేస్తాయని రోగకారణాలు,రోగ నివారణ, టీకాలు తదితర విషయాలపై తల్లులకు అవగాహన ఉంటే బిడ్డలను సురక్షితంగా రక్షించుకోవచ్చని తెలిపారు. కార్యక్రమంలో కనిగిరి మండల విద్యాధికారి నారాయణ రెడ్డి, పారా లీగల్ వాలంటీర్,గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ మంద్రు రమేష్ బాబు హాస్పిటల్ సిబ్బంది, ఆశా కార్యకర్తలు,గర్భిణీలు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.






## అలంకార ప్రాయంగా...

### అసంపూర్తిగా ఉన్న వాటిని పూర్తి చేస్తాం యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు





(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం టౌన్, నవంబర్ 7)

యర్రగొండపాలెం పట్టణంలోని పుల్లలచెరువు రోడ్డులో గల వ్యవసాయ మార్కెట్ యార్డ్ భవన సముదాయాన్ని, రైతు బజార్‌ను యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు పరిశీలించారు. అనంతరం వినుకొండ రోడ్డులోని మార్కెట్ యార్డును పరిశీలించారు. ఈ సందర్భంగా టిడిపి ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ యర్రగొండపాలెం నియోజకవర్గంలో అసంపూర్తిగా ఉన్న మార్కెట్ యార్డ్ అందుబాటులో లేక నియోజకవర్గ రైతులు పట్టణాలకు తమ పంటలను తీసుకొని వెళ్లి తక్కువ రేటుకు అమ్ముకుని నష్టపోతున్నారని, సాధ్యమైనంత త్వరలో అందుబాటులో ఉన్న మార్కెట్ యార్డ్ పనులను పూర్తి చేసి రైతులకు అందుబాటులో తీసుకురావడానికి కృషి చేస్తున్నాని తెలిపారు. రైతు బజార్, మార్కెట్ యార్డు రైతులకు, ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడంతో నియోజవర్గంలో ఉన్న రైతులు లాభపడతారని, ప్రజలకు నాణ్యమైన కూరగాయలు అందుబాటులో ఉంటాయాని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు చేకూరి సుబ్బయ్య, తెలుగుదేశం పార్టీ నాయకులు మంత్ర నాయక్ , సత్యనారాయణ గౌడ్, చిట్యాల వెంగల్‌రెడ్డి, శనగ నారాయణరెడ్డి, కాకర్ల కోటయ్య, టిడిపి పట్టణ అధ్యక్షుడు షేక్ మస్తాన్ వలి, వ్యవసాయశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రూ.80 కోట్లతో ఉపాధి హామీ పథకం కింద అభివృద్ధి పనులు



జిల్లా కలెక్టర్ ఆనంద్





(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, నవంబర్ 7)

జిల్లాలో సుమారు రూ.80 కోట్లతో ఉపాధి హామీ పథకం కింద పలు అభివృద్ధి పనులు ముమ్మరంగా చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ ఆనంద్ చెప్పారు. గురువారం ఉదయం కలిగిరి, వింజమూరు, జలదంకి మండలాల్లో పర్యటించిన కలెక్టర్, ఉపాధి హామీ పనులు జరుగుతున్న తీరును స్వయంగా పరిశీలించారు. తొలుత కలిగిరి మండలం వెలగపాడు గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద నిర్మిస్తున్న క్యాటిల్ షెడ్ (మినీ గోకులం) పనులను కలెక్టర్ పరిశీలించారు. లబ్ధిదారుడితో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం ఉపాధి హామీ పథకం కింద మంజూరై సాగులో ఉన్న నిమ్మ తోటను కలెక్టర్ పరిశీలించారు. నిమ్మ తోట పంటకాలం, దిగుబడి, మార్కెటింగ్, ఆదాయం మొదలైన విషయాలను రైతు వినోదమ్మను అడిగి తెలుసుకున్నారు. ఈ నిమ్మ తోటకు డ్రిప్ ఇరిగేషన్ మంజూరు చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం వింజమూరు మండలం నంది గుంటలో పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో ఉపాధి హామీ నిధులతో నిర్మిస్తున్న అంతర్గత సిమెంట్ రోడ్డు నిర్మాణాన్ని కలెక్టర్ పరిశీలించారు. నంది గుంటలోని అంగన్వాడీ ప్రీ ప్రైమరీ కేంద్రాన్ని సందర్శించి పలు రిజిస్టర్లు తనిఖీ చేశారు. విద్యార్థుల బరువు, ఎత్తు పరిశీలించారు. మండల పరిషత్ పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేసి విద్యార్థులు కలిసి భోజనం చేశారు. అనంతరం జలదంకి మండలం బ్రాహ్మణక్రాక అగ్రహారంలో అంతర్గత సిమెంట్ రోడ్డు నిర్మాణాన్ని కలెక్టర్ పరిశీలించారు. జలదంకి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కళాశాలలో అదనపు తరగతి గదుల నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థులకు పరిశుభ్రత పై అవగాహన కల్పించాలని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మీడియాతో మాట్లాడుతూ జిల్లాలో ఉపాధి హామీ పనులు వేగంగా జరుగుతున్నాయని, 80 కోట్లతో సిమెంట్ రోడ్లు, మినీ గోకులాలు నిర్మిస్తున్నట్లు చెప్పారు. ఈ పనులన్నీ కూడా రెండు నెలల్లో పూర్తయ్యేలా చర్యలు చేపట్టామన్నారు. 1300 పైగా మినీ గోకులాలు చేసామని, సుమారు వందకు పైగా పూర్తి అయినట్లు కలెక్టర్ చెప్పారు. మిగిలినవి కూడా త్వరలో పూర్తి చేసి పశు వుల సంరక్షణకు చర్యలు చేపట్టనున్నట్లు చెప్పారు. ఉపాధి హామీ పనుల్లో ఎక్కువ మంది కూలీలు పాల్గొనేలా అందరూ అవగాహన కల్పించాలని, దీంతో గ్రామాల్లో అభివృద్ధి పనులు ఎక్కువగా మంజూరయ్యే అవకాశం ఉందని చెప్పారు. జిల్లాలోని 500 అంగన్వాడి కేంద్రాల్లో మరుగుదొడ్లు, మంచినీటి సౌకర్యం కల్పించేందుకు ఆర్డబ్ల్యూఎస్ ఆధ్వర్యంలో మొదలయ్యాయని, మరుగుదొడ్ల మరమ్మతులు, నూతన మరుగుదొడ్ల మంజూరు చేపడుతున్నట్లు చెప్పారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధి హామీ పథకంపై ప్రత్యేక దృష్టి సారించాయని, ఇప్పటికే జిల్లాలో 2800కు పైగా రకరకాల పనులకు మంజూరు ఉత్తరం ఇచ్చినట్లు కలెక్టర్ చెప్పారు. ఈ పనులన్నీ కూడా వేగంగా పూర్తి అయ్యేలా చర్యలు చేపట్టినట్లు కలెక్టర్ చెప్పారు. కలెక్టర్ వెంట కావలి ఆర్డిఓ వంశీకృష్ణ, డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ గంగా భవాని, పంచాయతీరాజ్ ఎస్ ఈ అశోక్ కుమార్, కలిగిరి ఎంపీడీవో ప్రత్యూష, తాసిల్దార్ రవీంద్రబాబు, సర్పంచ్ వెంకటసుబ్బయ్య, పలువురు మండల స్థాయి అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు ఉన్నారు.

## రాజ్యసభ సభ్యుడు వైవీ సుబ్బారెడ్డిని కలిసిన ఉల్లపాలెం వైసీపీ నేతలు



(షణ్ముఖ వెలుగు, సింగరాయకొండ, నవంబర్ 7)

మండలంలోని ఉల్లపాలెం గ్రామ వైసిపి పార్టీ నాయకులు గురువారం తాడేపల్లిలోని రాజ్యసభ సభ్యుడు వైసిపి పార్టీ సీనియర్ నాయకుడు వైవీ సుబ్బారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఇద్దరి మధ్య కొద్దిసేపు సుదీర్ఘంగా రాష్ట్ర రాజకీయ స్థితిగతుల పై చర్చించామని గ్రామ వైసిపి పార్టీ సీనియర్ నాయకుడు గౌరవరపు అంకమ్మరెడ్డి తెలిపారు. గ్రామంలో వైసీపీ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నామని అంకమ్మరెడ్డి వైవి సుబ్బారెడ్డితో తెలిపారు. ఈ కార్యక్రమంలో అనంతరం పురిని దేవారెడ్డి, పుట్టా శ్రీనివాస్‌రెడ్డి, కావూరి ప్రభాకర్‌రెడ్డి, గౌరవరపు అంకమ్మరెడ్డి, పుచ్చలపల్లి వెంకట్రావురెడ్డి, పుట్ట వెంకట్రావు, వైవి సుబ్బారెడ్డిని కలిసిన వారిలో ఉన్నారు.

## ఇంటి వద్దనే క్యాన్సర్ సంబంధించిన రక్త పరీక్షలు

కనిగిరి డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ సృజన





(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, నవంబర్ 7)

క్యాన్సర్ కు సంబంధించిన రక్త పరీక్షలు ఈ నెల 14వ తేదీ నుండి ఇంటి వద్దనే ఐదు రకాల రక్త పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని కనిగిరి డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ సృజన తెలిపారు. గురువారం కనిగిరి పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలనుండి పురవీధుల్లో క్యాన్సర్‌పై అవగాహన ర్యాలీ కార్యక్రమం ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ సృజన మాట్లాడుతూ క్యాన్సర్ కు సంబంధించిన రక్త పరీక్షలైన డయాబెటిక్, హైపర్ టెన్షన్, ఓరల్ క్యాన్సర్, బ్రెస్ట్ క్యాన్సర్, సర్వేకల్ క్యాన్సర్‌కు సంబంధించిన రక్త పరీక్షలు చేయడం జరుగుతుందని ఆమె తెలిపారు. మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజలు ఆరోగ్యానికి అధిక ప్రాధాన్యత కల్పిస్తుందన్నారు. కనుక కనిగిరి పట్టణ ప్రజలందరూ ఆరోగ్య సిబ్బంది చేపడుతున్న ఐదు రకాల క్యాన్సర్ రక్త పరీక్షలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రియర్శనందా, డాక్టర్ ఫణి కుమార్, ఆరోగ్య సిబ్బంది, ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## యుటిఎఫ్ నూతన అధ్యక్షుడిగా మోదుగుల శ్రీనివాస్



(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం టౌన్, నవంబర్ 7)

యర్రగొండపాలెం మండల ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్) నూతన కార్యవర్గ ఏర్పాటు సమావేశం జరిగినది. యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఒద్దుల వీరారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని కార్యవర్గ ఏర్పాటు కార్యవర్గ సభ్యుల బాధ్యతలు , ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలన్నిటిని కులం కుశంగా వివరించాడు. అనంతరం యుటిఎఫ్ మండల అధ్యక్షుడిగా మోదుగుల శ్రీనివాస్ ను సభ్యులందరూ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షుడితో పాటు కార్యవర్గ సభ్యులను కూడా ఏకగ్రీవంగానే ఎన్నుకున్నారు. అధ్యక్షుడు మాట్లాడుతూ నాకు ఈ బాధ్యతను అప్పగించిన గౌరవ జిల్లా అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలియజేశాడు. నేను ఈ బాధ్యతను స్వార్థం కోసం ఉపయోగించుకోకుండా అందరి ప్రయోజనం కోసం అన్ని విషయాలలో ముందుండి ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ మరింత బలోపేతం చేయడానికి నా శాయశక్తుల కృషి చేస్తానని అందరి సమక్షంలో కార్యవర్గ సభ్యులతోపాటు ప్రమాణం చేస్తున్నాను. నాకు ఇంతటి బాధ్యతను అప్పగించిన ప్రతి ఒక్కరికి ఎల్లవేళలా మీకు రుణపడి ఉంటానని అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈకార్యవర్గ సమావేశం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో యుటిఎఫ్ మండల అధ్యక్షుడు ఆర్ వెంకటేశ్వర్ నాయక్ అధ్యక్షతన జరిగినది. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి బబుల్ నాయక్, రాష్ట్ర కౌన్సిలర్ బి నరసింహారావు, జిల్లా ఆడిట్ కమిటీ మెంబర్ అడిపి నాగయ్య, ప్రత్యేక అతిథులుగా హాజరయ్యారు. యుటిఎఫ్ నూతన మండల కార్యవర్గ గౌరవ అధ్యక్షులు పి కృష్ణమూర్తి, అధ్యక్షులు ఎం శ్రీనివాస్, సహాయక అధ్యక్షులు మరియు పి.రోశమ్మ , ప్రధాన కార్యదర్శి కే దుర్గాప్రసాద్, కోశాధికారి పి సిహెచ్ కృష్ణారావు, ఎఫ్ డబ్ల్యూ ఎస్ కన్వీనర్ సిహెచ్ మల్లికార్జునరావు, మహిళా కార్యదర్శి సిహెచ్ రాధా, జిల్లా కౌన్సిలర్ ఏ నాగయ్య, పి రవికుమార్, ఆర్ వెంకటేశ్వర్ల నాయక్, మందా భాస్కర్, ఆర్ ఏస నాయక్, డి బాలు నాయక్, ఆర్ నాగేశ్వరావు నాయక్, డి మల్లికార్జున్ రెడ్డి లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. జిల్లా అధ్యక్షుడు కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఏపీ రెసిడెన్షియల్ స్కూల్‌ను సందర్శించిన రాష్ట ఆహార కమీషన్ చైర్మన్ విజయ ప్రతాప్‌రెడ్డి





(షణ్ముఖ వెలుగు, నాగులుప్పలపాడు, నవంబర్ 7)

రాష్ట్ర ఆహార కమీషన్ చైర్మన్ విజయ ప్రతాప్‌రెడ్డి నాగులుప్పలపాడు మండలం అమ్మనబ్రోలు ఆంధ్రప్రదేశ్ రెసిడెన్షియల్ స్కూల్ (బాలికల) పాఠశాలను గురువారం సందర్శించారు. పాఠశాల నందు వంటశాల, ప్రొవిజన్స్ గదిని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. పాఠశాలలోని ప్రిన్సిపల్ కే మాధవి, విద్యార్థినులతో మాట్లాడి ఆహారం నాణ్యత గురించి, బోధన గురించి ఆరా తీశారు.

## స్విమ్స్ ఆధ్వర్యంలో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ ప్రారంభం

(షణ్ముఖ వెలుగు, సూళ్లూరుపేట ఇంచార్జ్, నవంబర్ 7)

స్విమ్స్, శ్రీ బాలాజీ ఇనిస్టిట్యూట్ ఆఫ్ అంకాలజీ ఆధ్వర్యంలో గురువారం సూళ్లూరుపేట డివిజన్‌లోని తడ పిహెచ్ సి పరిధిలో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ ప్రారంభమైంది. ఇందులో భాగంగా అండగుండాల గ్రామంలోని మండల పరిషత్ పాఠశాలలో పింక్ బస్ ద్వారా క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సహకారంతో తిరుపతి జిల్లాలో పింక్ బస్సుల ద్వారా మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ వేగవంతంగా జరుగుతోంది. పింక్ బస్సులో మహిళలు, పురుషులకు నోటి క్యాన్సర్ పరీక్షలు, మహిళలకు రొమ్ము క్యాన్సర్ కోసం మామోగ్రామ్, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ కోసం పాప్ స్మియర్ పరీక్షలను ఉచితంగా నిర్వహించారు. మహిళలు, పురుషులు విశేషంగా విచ్చేసి క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకున్నారు. కాగా, తడ పిహెచ్ సి పరిధిలో నవంబరు 8న గ్రద్దగుంట, కొండూరు, నవంబరు 11న మాంబట్టు, కడలూరు, నవంబరు 12న తడ, కారిజాత, నవంబరు 14న తడకండ్రిగ-1, తడకండ్రిగ-2లో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంపులు జరుగనున్నాయి. ఈ కార్యక్రమంలో తడ వైద్యాధికారి డాక్టర్ కె.కిషోర్ కుమార్, స్విమ్స్ బాలాజీ ఇనిస్టిట్యూట్ ఆఫ్ అంకాలజీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ చైతన్యభాను, సర్పంచ్ కె.సుజాత, పంచాయతీ కార్యదర్శి బాబు సాహెబ్, స్థానిక నాయకులు సుధాకర్, సిహెచ్ఓ రాజు, ఎంల్ హెచ్ పి పి.భార్గవి, ఏఎన్ఎంలు సుప్రజ, ప్రశాంతి, నర్సింగ్ సిబ్బంది, స్థానిక వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.




## అండర్ 14 వాలీబాల్ పోటీలకు ఎం కృప ఎంపిక



(షణ్ముఖ వెలుగు, చీమకుర్తి, నవంబర్ 7)

68వ రాష్ట్రస్థాయి అండర్ 14 వాలీబాల్ పోటీలకు జడ్.పి.హెచ్.ఎస్ గర్ల్స్ నుంచి. చీమకుర్తి జిల్లా పరిషత్ బాలికొన్నత పాఠశాలలో చదువుతున్న ఎం. కృప ఎంపికయ్యారు. ఈ నెల 9, 10వ తేదీలలో విజయనగరం జిల్లా భోగాపురం లో జరుగు వాలీబాల్ పోటీల లో పాల్గొంటుంది. ఈ క్రీడాకారిణి ని పాఠశాల ఇన్చార్జి హెచ్ఎం వై స్వరూప రాణి, మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాఠశాల పి.డి డి స్వరూప వాణి అభినందించారు.

## పొగాకు పంటకు ప్రత్యామ్నాయ పంటలు వేసుకోవాలి

రైతులకు సూచించిన ఏడీఏ బాలాజీ నాయక్



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, నవంబర్ 7)

గురువారం మండలంలోని గజ్జలకొండ, రామచంద్రాపురం, కోలభీమునిపాడు, జమ్మనపల్లి గ్రామాల యందు మార్కాపురం ఏ.డీ.ఏ బాలాజీ నాయక్ అధ్యక్షతన గ్రామసభలు నిరవహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా రైతులు పొగాకు పంటకు బదులు ప్రత్యామ్నాయ పంటలు అయిన శనగ, మినుము, కంది, పెసర, అలసంద, సజ్జ, కొర్ర పంటలను సాగు చేసుకోవాలని,వాటి ద్వారా తక్కువ పెట్టుబడితో అధిక లాభం పొందవచ్చునని రైతులకు తెలియజేసారు. పొగాకు మార్కెట్ ధరలు స్థిరంగా లేకపోవడం, సాగు ఖర్చులు, అధిక కూలీల ధరలు, కౌలు ధరల వలన రైతులు నష్టపోయే ప్రమాదముందన్నారు. అందువలన పొగాకు సాగు విస్తీర్ణం తగ్గించాలని ఆయన రైతులకు సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మార్కాపురం మండల ఏ.ఓ దేవిరెడ్డి శ్రీనివాసులు, డీ.ఆర్.సి ఏ.ఓ శైలజ,గజ్జలకొండ, రామచంద్రాపురం, కోలాభీమునిపాడు, జమ్మనపల్లి రైతుసేవాకేంద్రం సిబ్బంది నవీన్ కుమార్, ఖైరూన్, సంధ్యా మరియు రైతులు పాల్గొన్నారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com

# పంట కాలువలు బాగుపడుతుంటే ఓర్చుకోలేకపోతున్న కాకాణి

## సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి







(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, నవంబర్ 7)

రైతుల భాగస్వామ్యంతో పనులు జరుగుతుంటే అంత బాధెందుకో అని టీడీపీ నాయకులు అన్నారు. కరోనా హౌస్ వదిలి ఊళ్లలోకి వస్తే అవినీతిని ప్రశ్నించి చెక్కతో కొట్టేందుకు రైతులు సిద్ధంగా ఉన్నారు. మొన్న కనుపూరు కాలువ వద్ద డ్రామాకు తెరలేపి చివరకు తోక ముడిచారు. రైతులు చేసుకుంటున్న పనులకు టెండర్ల పేరుతో వేషాలేస్తే తరిమికొట్టేందుకు సిద్ధంగా ఉన్నారని గుర్తుంచుకోండి. పొదలకూరు మండలం సూరాయపాళెం సమీపంలో సంగం ఆనకట్ట వద్ద నుంచి కనుపూరు కాలువకు నీళ్లు విడుదల చేసిన సందర్భంగా సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి వ్యాఖ్యానించారు. సంగం ఆనకట్ట వద్ద నుంచి కనుపూరు కాలువకు నీటిని విడుదల చేశామన్నారు. అక్టోబర్ 20వ తేదీ నాటికే నీటిని వదిలిపెట్టాల్సింది. అదును పోతోందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తూ వస్తున్నారు. సర్వేపల్లి నియోజకవర్గవ్యాప్తంగా 10 రోజుల నుంచి 30 ప్రొక్లెయిన్లు, 15 డోజర్లు పనిచేస్తున్నాయి. ఐదేళ్ల తర్వాత కాలువల్లో పూడికతీత ముమ్మరంగా సాగుతోంది. ఇది చూసి కాకాణి గోవర్ధన్ రెడ్డికి నిద్రపట్టడం లేదు. వారి హయాంలో మాదిరిగా కాలువల నిండా నీళ్లు వదిలి పూడికతీత పేరుతో బోట్ షికారు చేయలేదని బాధపడిపోతున్నట్టున్నాడు. పనులు చేయకుండానే బిల్లులు చేసుకోలేదని ఫీలయిపోతున్నాడు. గత ఏడాది రెండో పంటలో లక్ష ఎకరాల పంటకు 40 టీఎంసీల నీటిని కాజేసిన పెద్ద మనుషులు వాళ్లు. ఈ ఏడాది మొదటి పంటలో మూడు లక్షల ఎకరాలకు నీళ్లు ఇవ్వకుండా బీడు పెట్టిన మహానుభావులు. ఇప్పుడు కాలువలు బాగుపడి ఆయకట్టు మొత్తం పంట పండిపోతుందని తెగ బాధపడిపోతున్నారు. రేపు మధ్యాహ్నం ఐఏబీ సమావేశం జరగబోతోందన్నారు. ఒక్క చుక్క సాగు, తాగునీరు వృథాకాకుండా కాపాడటమే మా లక్ష్యమన్నారు. ఇప్పుడు నీళ్లు వృథా అయితే తర్వాత పంట విషయంలో రైతులు నష్టపోయే ప్రమాదముందన్నారు. మేము గతంలో ఒక టీఎంసీ నీటికి 16 వేల ఎకరాలు పండించి చరిత్ర సృష్టించారన్నారు. 2023లో 1.05 లక్షల ఎకరాలకు 40 టీఎంసీలు ఖర్చు పెట్టి వైసీపీ నేతలు చరిత్ర సృష్టించారన్నారు. ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రధాన జలవనరుల్లో పూడికతీత పనులు పూర్తయ్యాయి. రేపోమాపో అన్ని కాలువలకు నీళ్ల విడుదల చేయబోతున్నారన్నారు. నీటి విడుదలకు ఇప్పటికే 10 రోజులకు పైగా ఆలస్యమైంది. సర్వేపల్లి నియోజకవర్గంలోని కాలువల్లో పూడిక ఎందుకు తీస్తున్నారని కాకాణి గోవర్ధన్ రెడ్డి ప్రశ్నిస్తున్నాడు. గతంలో నక్కలకాలువలో పూడికతీతను రూ.11 కోట్లతో టెండర్ పిలవకుండా ఎందుకు చేస్తున్నారని మేం ప్రశ్నించాం..

నక్కలకాలువ పంట కాలువ కాదు.. కేవలం డ్రైన్ మాత్రమేనని తెలిపారు. అప్పట్లో రూ.11 కోట్లతో కేవలం ఒక్క నక్కల కాలువలో పూడిక తీస్తే ఇప్పుడు రూ.7 కోట్లతోనే సర్వేపల్లి నియోజకవర్గ వ్యాప్తంగా 200కి పైగా పనులను చేస్తున్నాం, మొన్న డిసెంబరులో ఐదు ప్యాకేజీల పేరుతో రూ.18.50 కోట్లు స్వాహా చేశారు. సీఈ రిజెక్ట్ చేసిన ప్యాకేజీలను అప్పటి ఎస్ఈ ఆమోదించి కాకాణి అండ్ బ్యాచ్ కి దోచిపెట్టాడు. వైసీపీ ప్రభుత్వం ఏ కాలువ పని చేశారో రైతులకు కూడా తెలియకుండా బిల్లులు చేసుకున్నారు. మన ప్రభుత్వంలో ప్రతి పనిని రైతుల భాగస్వామ్యంతో వారి పర్యవేక్షణలో చేస్తున్నామన్నారు. రైతుల భాగస్వామ్యంతో ఓ అండ్ ఎం పనులు జరుగుతున్నాయని కాకాణి కడుపు రగిలిపోతోందన్నారు. కరోనా ప్యాలెస్ లో కూర్చుని క్యాష్ లెక్కపెట్టుకోవడం కాదు ఇప్పుడు గ్రామాల్లోకి వెళ్లి రైతుల మధ్య నిలబడి మాట్లాడాలన్నారు. వైసీపీ పాలనలో సాగిన విచ్చలవిడి అవినీతిపై చెక్కతో కొట్టేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు.

### రైతుల జోలికి వచ్చే దమ్ము కాకాణి గోవర్ధన్ రెడ్డికి ఉందా...

మొన్న కనుపూరు కాలువ వద్ద డ్రామా చేద్దామని తోకముడిచారన్నారు. ఇప్పుడు రైతులు చేసుకుంటున్న పనులకు టెండర్లు వేసి బిల్లులు చేసుకుందామని ఆశపడితే వారే తరిమికొడతారన్నారు. వైసీపీ హయాంలో ప్రభుత్వానికి ధాన్యం విక్రయించిన రైతులకు ఆరేడు నెలలు నగదు చెల్లించకుండా వేధించారన్నారు. ఇప్పుడు 48 గంటల్లోనే నగదు చెల్లిస్తామని మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రకటించారన్నారు. వ్యవసాయ శాఖను మూతేసిన కాకాణికి రైతుల గురించి మాట్లాడే అర్హత ఎక్కడిదన్నారు.

### అన్నదాతల శ్రేయస్సే మా లక్ష్యం

వైసీపీ ప్రభుత్వంలో కాకాణి కమీషన్ల కోసం నిలిపేసిన దేగపూడి-బండేపల్లి కాలువను ఇప్పుడు పూర్తి చేస్తాం. ఐదేళ్లుగా అడుగు ముందుకు పడని సోమశిల దక్షిణ కాలువ పెండింగ్ పనులను దాతల సహకారంతో చేపట్టి అదనంగా 5 వేల ఎకరాలకు సాగునీరు అందిస్తామని ఎమ్మెల్యే సోమిరెడ్డి స్పష్టం చేశారు.

# అనిల్ బాబును పరామర్శించిన ఆదాల



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, నవంబర్ 7)

రాష్ట్ర ఆప్కాబ్ మాజీ చైర్మన్ కొండూరు అనిల్ బాబు తండ్రి కొండూరు గోవిందయ్య ఇటీవల కాలం చేసిన విషయం తెలిసిందే . ఈ నేపథ్యంలో గురువారం నెల్లూరు పార్లమెంట్ నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పరిశీలకులు ఆదాల ప్రభాకర్ రెడ్డి అల్లూరు మండలంలోని ఇసుకపల్లి గ్రామంలో కొండూరు గోవిందయ్య కుమారుడు ఆప్కాఫ్ మాజీ చైర్మన్ కొండూరు అనిల్ బాబును, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా కొండూరు గోవిందయ్య చిత్రపటానికి మాజీ ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి పూలమాలవేసి ఘననివాళులు అర్పించారు. గోవిందయ్యకు నివాళులర్పించిన వారిలో నెల్లూరు విజయ డైరీ కొండ్రెడ్డి రంగారెడ్డి, జడ్పిటిసి సభ్యులు మల్లు సుధాకర్ రెడ్డి, రైల్వే బోర్డు సభ్యులు స్వర్ణ వెంకయ్య, మాజీ ఏఎంసీ చైర్మన్ ఏసు నాయుడు, స్టేట్ ఎంఎస్ఎమ్ఈ మాజీ డైరెక్టర్ పాశం శ్రీనివాస్, పార్టీ నాయకులు కొండేటి నరసింహారావు, కల్లూరు లక్ష్మీరెడ్డి, షేక్ అల్లాబక్షు, నవీన్, ప్రభు తదితరులు ఉన్నారు.

# కూకాటి కుటుంబ సభ్యులకు ఆదాల పరామర్శ






(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, నవంబర్ 7)

ఇందుకూరుపేట మండలం జేజే పేట గ్రామ మాజీ సర్పంచ్ కూకాటి కమలమ్మ ఇటీవల కాలం చేశారు. ఈ నేపథ్యంలో గురువారం ఆమె ఉత్తరక్రియలు సందర్భంగా నెల్లూరు పార్లమెంట్ నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పరిశీలకులు ఆదాల ప్రభాకర్ రెడ్డిగారు ఆమె కుమారులు కూకాటి సుధాకర్ రెడ్డి కూకటి వెంకటేశ్వర్లురెడ్డి, కూకటి శ్రీనాథరెడ్డి, ఇతర కుటుంబ సభ్యులను పరామర్శించారు. అదేవిధంగా కూకటి కమలమ్మ చిత్రపటానికి మాజీ ఎంపీ ఆదాల పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. కూకటి కమలమ్మకి నివాళులు అర్పించిన వారిలో నెల్లూరు విజయ డెయిరీ కొండ్రెడ్డి రంగారెడ్డి, జడ్పిటిసి సభ్యులు మల్లు సుధాకర్ రెడ్డి, రైల్వే బోర్డు సభ్యులు స్వర్ణ వెంకయ్య, మాజీ ఏఎంసీ చైర్మన్ ఏసు నాయుడు, స్టేట్ ఎంఎస్ఎమ్ఈ మాజీ డైరెక్టర్ పాశం శ్రీనివాస్, మాజీ కార్పొరేటర్ లేబురు పరమేశ్వర్ రెడ్డి, పార్టీ నాయకులు కొండేటి నరసింహారావు, కల్లూరు లక్ష్మీరెడ్డి, షేక్ అల్లాబక్షు, అనిల్, సురేష్, నవీన్, ప్రభు తదితరులు ఉన్నారు.

# మనుబోలు ఇన్‌ఛార్జి తహసీల్దార్‌గా వెంకటాచలం తహసీల్దార్ కే శ్రీనివాసులు



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, నవంబర్ 7)

మనుబోలు ఇంచార్జ్ తహసీల్దారుగా వెంకటాచలం తహసీల్దార్ కే శ్రీనివాసులు గురువారం సాయంత్రం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేస్తున్న సిహెచ్ సుబ్బయ్య పది రోజులు సెలవు పెట్టారు. దీంతో వెంకటాచలం తహసీల్దార్ శ్రీనివాసులను ఇన్చార్జిగా జిల్లా కలెక్టర్ నియమించారు. రెవెన్యూ గ్రామసభలు జరుగుతున్న తరుణంలో తహసీల్దార్ సుబ్బయ్య సెలవు పెట్టడం పైన సర్వత్ర చర్చ జరుగుతుంది. ఏం జరిగిందో లోగుట్టు పెరుమాళ్లకెరుక అని పలువురు చర్చించుకుంటున్నారు.

# గంజాయి స్మగ్లర్‌లు అరెస్ట్

## తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలకు చెందిన నలుగురిని అదుపులోకి తీసుకున్న తడ పోలీసులు



(షణ్ముఖ వెలుగు, సూళ్లూరుపేట ఇంచార్జ్, నవంబర్ 7)

తిరుపతి జిల్లా సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ ఎల్ సుబ్బరాయుడు ఆదేశాల మేరకు అడిషనల్ సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ కె రవి మనోహరాచారి సూచనల మేరకు నాయుడుపేట డిఎస్పి జి చెంచుబాబు పర్యవేక్షణలో సూళ్లూరుపేట సిఐ ఎం.మురళీకృష్ణ తడ పోలీస్ స్టేషన్ ఎస్ఐ కె.కొండప నాయుడుకు వచ్చిన సమాచారం మేరకు వారి సిబ్బంది సహకారంతో తిరుపతి జిల్లా శ్రీ సిటీ జీరో పాయింట్ వద్ద వివిధ రకాల బ్యాగులలో గంజాయిని చెన్నైకి తీసుకొని పోవడానికి సిద్ధంగా ఉన్న నలుగురు నిందితులను అదుపులోకి తీసుకొని వాళ్లను విచారించి వాళ్ల వద్ద నుండి సుమారు 3 లక్షల విలువగల 20.8 కేజీల గంజాయిని ఒక సెల్ ఫోన్‌ని స్వాధీన పరుచుకుని కేసు నమోదు చేశారు. పట్టుబడిన ముద్దాయిలు దేవరాజ్, నరేష్, హరిహరన్, నారాయణ వీళ్ళపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు. పై కేసులో ముద్దాయిని పట్టుకొని అరెస్టు చేయడంలో ప్రతిభ కనబరిచిన సూళ్లూరుపేట సిఐ మురళీకృష్ణ తడ పోలీస్ స్టేషన్ ఎస్ఐ కే కొండప నాయుడు, సిబ్బందిని తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్ సుబ్బరాయుడు అభినందించారు.

# జాతీయ క్యాన్సర్ అవగాహన దినోత్సవం ర్యాలీ



(షణ్ముఖ వెలుగు, వరదయ్యపాలెం, నవంబర్ 7)

మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జాతీయ క్యాన్సర్ అవగాహన దినోత్సవం ఈ సందర్భంగా వైద్య అధికారులు డాక్టర్ ఎన్ ఉదయ్ కుమార్, డాక్టర్ ద్వేత ఆధ్వర్యంలో జాతీయ క్యాన్సర్ అవగాహన ర్యాలీ నిర్వహించడం జరిగింది . 18 సంవత్సరాల పైబడిన ప్రతి పౌరులకి ఉచితంగా నిర్వహించబడుతుంది ముందస్తు పరీక్ష క్యాన్సర్ నుండి రక్ష, పొగ త్రాగవద్దు, క్యాన్సర్‌కి గురి కావద్దు,మత్తు పదార్థాలు వద్దు ఆరోగ్యం ముద్దు ఇటువంటి నినాదాలతో ర్యాలీ నిర్వహించడం జరిగినది. 18 సంవత్సరాలు దాటిన ప్రతి పౌరునికి క్యాన్సర్ పరీక్షలు నిర్వహిస్తారని , అందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలి. క్యాన్సర్ నివారించాలి అంటే స్క్రీనింగ్ తోనే సాధ్యమని తెలియచేయడం జరిగింది. మీ ఇంటి వద్దకె వైద్య సిబ్బంది వచ్చి అందరికీ క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహిస్తారని, ముఖ్యంగా గర్భశయ క్యాన్సర్ నోటి క్యాన్సర్ , రొమ్ము క్యాన్సరు స్క్రీనింగ్ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య అధికారుల డాక్టర్ ఉదయ్ కుమార్,డాక్టర్ ద్వేత, సామజిక ఆరోగ్య అధికారి మధుసూదన్,పి హెస్ ఎస్ తులసమ్మ, ఆరోగ్య పర్యవేక్షకురాలు జయలక్ష్మి,ఎం ఎల్ హెస్ పి లు,ఎ ఎన్ ఎమ్ లు,ఆశ కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# నెల్లూరు మ్యూజియంను కమిషనర్‌తో కలిసి సందర్శించిన టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, నవంబర్ 7)

నెల్లూరు నగరంలోని మాగుంట లేఔట్ లో ఉన్న నెల్లూరు మ్యూజియంలో టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, నెల్లూరు నగర కార్పొరేషన్ కమిషనర్ సూర్య తేజ తదితరులు సందర్శించారు. ఈ సందర్భంగా మ్యూజియంకు నిధులు తీసుకు రావడంతో పాటు దాని అభివృద్ధికి తీసుకోవలసిన చర్యల గురించి చర్చించారు.



# మహిళల అక్షరాస్యత ఉల్లాస్ యొక్క లక్ష్యం

## డిప్యూటీ డైరెక్టర్ వెంకటేశ్వరరావు





(షణ్ముఖ వెలుగు, జరుగుమల్లి, నవంబర్ 7)

మహిళల అక్షరాస్యతే ఉల్లాస యొక్క ముఖ్య ఉద్దేశం అని డిప్యూటీ డైరెక్టర్ వెంకటేశ్వరరావు అన్నారు. స్థానిక వెలుగు కార్యాలయంలో గురువారం 53 మంది వాలంటీర్లకు శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిప్యూటీ డైరెక్టర్ వెంకటేశ్వరరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలతోనే నిరీక్ష రాసిన నిర్మూలన జరుగుతుందని మహిళలు ఉన్నత స్థాయి ఎదగవచ్చని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మహిళలకు అత్యధిక ప్రాధాన్యత కల్పించారని అన్నారు, నిరక్షరాశులను అక్షరాసులుగా చేసే క్రమంలో డిజిటల్ ఆర్థిక సాంకేతిక అక్షరాస్యత సాధించే విధంగా మహిళలు ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి నాగేంద్రవదన్, ఏపీఎం జయరాజు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత నియమాలు పాటించాలి



(షణ్ముఖ వెలుగు, నాయుడుపేట, నవంబర్ 7)

రోడ్డు భద్రత నియమాలు పాటించాలని డీఎస్పీ చెంచుబాబు తెలిపారు. నాయుడుపేటలో సుమారు 200మంది ఆటో డ్రైవర్లతో సీఐ బాబి, ఎస్ఐ శ్రీహరిబాబు సమావేశం నిర్వహించారు. డీఎస్పీ మాట్లాడుతూ ప్రతి ఒక్క ఆటో డ్రైవర్ లైసెన్స్ కలిగి ఉండాలని, ఆడవారిపట్ల అసభ్యంగా ప్రవర్తించకుండా సభ్యతగా మెలగాలన్నారు. ఆటో డ్రైవర్ అసభ్యంగా ప్రవర్తించిన, దౌర్జన్యం చేసిన 112 ఫోన్ చేయాలని తెలియజేశారు.